


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 264 | శుక్రవారం 02 - 10 -2026 | పేజీలు : 12 | వెల-3


## అరకును గ్లోబల్ కాఫీ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతాం: సీఎం చంద్రబాబు



## యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

- ప్రతి ఉద్యోగి పేదల ఆవేదనను అర్థం చేసుకోవాలి
- సిటిజన్ ఫస్ట్ అనేది సివిల్ సర్వీస్ ఉద్యోగుల లక్ష్యం
- ఢిల్లీలో యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ
- స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని

2లో



## అక్టోబర్ 4న తెలంగాణలో అమిత్ షా పర్యటన

- బీజేపీ ఆపరేషన్ తెలంగాణకు ప్రణాళిక
- వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ముందుకు
- కొత్త వ్యూహాలను సిద్ధం చేస్తోన్న కమల దళం
- ఖైరతాబాద్ ఉప ఎన్నికకూ సంసిద్ధమైన బీజేపీ
- రాష్ట్రంలో కేంద్ర మంత్రుల వరుస పర్య టనలు

2లో



తెలంగాణ కేంద్రంగా బీజేపీ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా కొత్త వ్యూహాలను సిద్ధం చేస్తోంది. ఇప్పటికే పలువురు కేంద్ర మంత్రులు తెలంగాణలో వరుస పర్య టనలు చేస్తున్నారు. గ్రేటర్, ఖైరతాబాద్ ఉప ఎన్నికతో పాటుగా పంచాయితీ ఎన్నికలకు సిద్దం అవుతున్న వేళ బీజేపీ నాయకత్వం కొత్త ప్రణాళిలతో బరిలోకి దిగుతోంది. అందులో భాగంగా నేరు గా కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన ఆసక్తిగా మారుతోంది. తెలంగాణలో బీజేపీ ఈ సారి కొత్త వ్యూహాలను అమలు చేస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా పావులు కదుపుతోంది. గ్రేటర్ ఎన్నికల్లో

# బీసీ రిజర్వేషన్లకు గొడ్డలి పార్టీయే అడ్డంకి.



- గత ప్రభుత్వంపై రేపల్లె సభలో చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వెంటిలేటర్‌పై పెడితే, తాము ఆక్సిజన్ అందించి కాపాడామన్న సీఎం
- అమరావతిని ఎడారి, శ్మశానం అన్నారని.. పోలవరాన్ని గోదావరిలో ముంచేశారని ఫైర్
- బీసీల రిజర్వేషన్లకు గత ప్రభుత్వం కుట్రపూరితంగా అడ్డుపడిందని ఆరోపణ
- స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నామని స్పష్టం

2లో

# రెండు డీఏలు మంజూరు



- ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త
- ఏడాదికి రెండున్నర వేలకోట్ల అదనపు భారం
- ఒక డీఏ రాబోయే జీతాలతో కలిపి పంపిణీ
- తెలంగాణ రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయాలు
- ఎల్‌నినో పరిస్థితులపై భేటీలో సుదీర్ఘ చర్చ
- కరవు పరిస్థితులపై చర్యలకు సమాలోచనలు
- ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లపై పలు సూచనలు
- ప్రాజెక్టులపై పునస్సమీక్షించాలని నిర్ణయం
- 10 ఈపీసీ సాగునీటి ప్రాజెక్టుల నిలిపివేత
- డిజిటల్ మీడియా అడ్వర్టైజింగ్‌కు న్యూ పాలసీ

2లో

## చెక్‌పవర్ పై ప్రభుత్వం కీలక నిర్ణయం

తెలంగాణలోని గ్రామ పంచాయతీల్లో చెక్ పవర్ విషయంలో జరుగుతున్న ఘర్షణకు చెక్ పెట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామాల్లో అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపుల విషయంలో ఎదురవుతున్న జాప్యానికి చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. సర్పంచ్, ఉప సర్పంచ్‌ల మధ్య విభేదాల కారణంగా చెక్కులపై సంతకాలు ఆలస్యం కావడం.. ఇలా జరగడం వల్ల అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో పడుతున్న పరిస్థితిని నివారించేందుకు కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది.

2లో

## దేవుళ్లపై మాట్లాడితే ప్రజల మద్దతు రాదు



- శివుడు, శ్రీరాముడిని వేరు చేసి వ్యాఖ్యలా?
- ఇచ్చిన హామీలు పక్కనపెట్టి కొత్త వివాదాలు
- సీఎం రేవంత్? వ్యాఖ్యలకు కిషన్ రెడ్డి కౌంటర్

2లో

## అందరికీ తెలియజేయాల్సిన సంతోషకరమైన సమాచారం ఇది

- అదృశ్యమైన గొర్రెల కాపరి బాలుడు రామయ్య కథ సుఖాంతం
- సోషల్ మీడియాలో వైరల్ పోస్టులతో స్పందించిన మంత్రి లోకేశ్
- రంగంలోకి దిగి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన నెల్లూరు కలెక్టర్
- రామయ్య చదువు, తల్లిదండ్రులకు అండగా ఉంటామని లోకేశ్ హామీ
- కుటుంబానికి ఇల్లు, తండ్రికి వైద్యం, తల్లికి ఉపాధి కల్పిస్తామన్న మంత్రి

సోషల్ మీడియా వేదికగా జరిగిన ఓ మంచి ప్రయత్నం ఫలించింది. నెల్లూరు జిల్లాలో అదృశ్యమైన గొర్రెల కాపరి



## ఎన్నికల కమిషన్ కార్యాలయం తగలబడిపోతది



- హైదరాబాద్‌లో మాత్రం మామూలుగా ఉండదు..
- ఓట్లు పునరుద్ధరించకుంటే ఊరుకొనేది లేదు
- దానం నాగేందర్ వివాదాస్పద వ్యాఖ్యలు

2లో

# ఖైరతాబాద్ ఉప ఎన్నిక ఇప్పట్లో లేదు.. !!

## హైకోర్టుకు ఈసీ స్పష్టీకరణ..

ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికపై నెలకొన్న ఉత్కంఠకు ప్రస్తుతానికి తెరపడింది. ఎలక్షన్ పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున అది తేలే వరకు ఖైరతాబాద్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయబోమని ఎన్నికల సంఘం హైకోర్టుకు స్పష్టం చేసింది. కాంగ్రెస్ నేత పి. విజయారెడ్డి దాఖలు చేసిన ఎలక్షన్ పిటిషన్ ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీ స్పష్టం చేసింది. దానం నాగేందర్ అనర్హతకు గురికావడంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయింది. ఈ నేపథ్యంలో ఉప ఎన్నిక నిర్వహణకు సంబంధించి ఈసీ తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది. అయితే ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ఎలక్షన్ పిటిషన్ తేలే వరకు ఉప ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వబోమని ఈసీ తాజాగా హైకోర్టుకు వెల్లడించింది. దీంతో ఖైరతాబాద్ ఉప ఎన్నిక నిర్వహణపై ప్రస్తుతానికి స్పష్టత వచ్చినట్లయింది.







- తెలంగాణలో ఉనికిని పదిలపరుచుకునేందుకు పవన్ కళ్యాణ్ మాస్టర్ ప్లాన్
- వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పార్టీ సంస్థాగత బలోపేతమే వ్యూహం
- తెలంగాణలో పోటీ తప్పనిసరి అంటున్న అభిమానులు, అధిష్ఠానంపై ఒత్తిడి
- రాష్ట్రంలో జనసేన భవిష్యత్తుకు ఇదే మొదటి లిట్మస్ టెస్ట్ అంటున్న రాజకీయ విశ్లేషకులు

2లో

ముక్కోణపు ఖైరతాబాద్ ఉప ఎన్నికలో నేను సైతం అంటూ 'జనసేన' పార్టీ కదం తొక్కే ప్రయత్నాలు చేస్తోంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీకి తాము సిద్ధమంటూ ఆ పార్టీ అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అప్పటి వరకూ ఉనికిని కాపాడుకునే క్రమంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి సంస్థాగతంగా బలోపేతం కావాలన్న వ్యూహంతో పవన్ మాస్టర్ ప్లాన్ అమలు చేస్తున్నట్లు విశ్లేషణలు జరుగుతున్నాయి. అదే క్రమంలో తెలంగాణలో పోటీ తప్పనిసరి అంటూ పవన్ అభిమానులు పార్టీ అధిష్టానంపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో జనసేన భవిష్యత్తుకు ఇదే మొదటి లిట్మస్ టెస్ట్ అని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. హైకోర్టు తీర్పుతో దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడటం, తెలంగాణ అసెంబ్లీ ఖైరతాబాద్ స్థానాన్ని ఖాళీగా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఖైరతాబాద్ ఉపఎన్నిక అనివార్యమైంది. తెలంగాణ రాజకీయాల్లో మళ్లీ క్రియాశీలక పాత్ర పోషిస్తామని, 2029 స్థానిక ఎన్నికలు, అసెంబ్లీ పోరులో గట్టిగా నిలబడతామని పవన్ కళ్యాణ్ ఇటీవల స్పష్టం చేశారు. తెలంగాణ సిద్ధాంతకర్తలు, విద్యార్థి సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తూ జనసేన పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు. ఇలాంటి సమయంలో ఖైరతాబాద్ ఉపఎన్నిక రూపంలో జనసేనకు మొదటి అసలైన పరీక్ష ఎదురైంది. పార్టీని తెలంగాణలో సీరియస్‌గా తీసుకోవాలంటే ఖైరతాబాద్ బరిలో నిలవడం తప్పనిసరిగా భావిస్తున్నారు. ఒకవేళ బరి నుంచి తప్పుకుంటే 'జనసేన' పార్టీ ఆంధ్రకే పరిమితమన్న ముద్ర వేస్తూ.. రాజకీయాల్లో ప్రచారం జరిగే అవకాశాలు ఉన్నాయి.

## ఎర్రవల్లి భూ సర్వే నివేదిక సిద్ధం

2లో

- 325 సర్వే నంబర్‌లో 388 ఎకరాల పరిశీలన
- 244 మంది అనుభవదారులకు నోటీసులు
- ప్రభుత్వానికి అందజేయనున్న అధికారులు

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉన్న ఎర్రవల్లి భూముల సర్వే

# బీసీ రిజర్వేషన్లకు గొడ్డలి పార్టీయే అడ్డంకి..

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, ఆర్థిక వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేశారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బాపట్ల జిల్లా రేపల్లెలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తెలుగుదేశం పార్టీ 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, గత 'గొడ్డలి పార్టీ' ప్రభుత్వం దాన్ని 24 శాతానికి తగ్గించిందని ఆరోపించారు. "దీనివల్ల దాదాపు 16,800 మంది బీసీలు పదవులు కోల్పోయారు. మేము మళ్లీ 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తే, వాళ్లే కోర్టుకు వెళ్లి అడ్డుపడ్డారు. బీసీలపై ద్వేషంతోనే ఈ కుట్ర చేస్తున్నారు. అయినా మేం వెనకడుగు వేయం. రేపే సుప్రీంకోర్టుకు వెళుతున్నాం. బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాడతాం" అని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన ఆర్థిక విధ్వంసంపై చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. "అప్పులు దొరక్కపోతే రాష్ట్ర ఆస్తులను తాకట్టు పెట్టారు. కనీసం మద్యపాన నిషేధం హామీని నిలబెట్టుకోకుండా, భవిష్యత్తులో 25 ఏళ్లపాటు మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చిన దారుణమైన పరిస్థితిని సృష్టించారు. మేం అధికారంలోకి వచ్చాక ఆ అప్పుల వడ్డీ రేట్లను తగ్గించి, ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నాం" అని వివరించారు. ముఖ్యమంత్రి అంటే సెక్రటేరియట్‌లో కూర్చోవడం కాదని, సామాన్యుడిలా ప్రజల మధ్య ఉంటూ వారి కష్టాలు తీర్చడమే తన బాధ్యత అని స్పష్టం చేశారు.

**అమరావతి జోలికెళితే మసైపోతారు!** రాజధాని అమరావతి, జీవనాడి పోలవరం ప్రాజెక్టులను గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నాశనం చేసిందని చంద్రబాబు ఆరోపించారు. "సైబరాబాద్‌ను నిర్మించిన అనుభవంతో అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనుకుంటే, అధికారంలోకి రాగానే మూడు రాజధానులంటూ నాటకాలకు తెరలేపారు. అమరావతిని ఎడారి, శ్మశానం అంటూ సర్వనాశనం చేశారు. కానీ రైతుల త్యాగాలు, ముక్కోటి దేవతల ఆశీస్సులతో అమరావతి నిలబడింది. ఇకపై అమరావతిని ఒక్క ఇంచు కూడా ఎవరూ కదిలించలేరు. ఆ ప్రయత్నం చేస్తే మసి అయిపోతారు" అని తీవ్రంగా హెచ్చరించారు. అదేవిధంగా, పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను గోదావరిలో ముంచేశారని, తాము మళ్లీ దాన్ని బాగుచేసి వచ్చే ఏడాది మార్చి నాటికి ఫేజ్-1 పూర్తి చేసి కృష్ణా నదికి నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతిపక్షంలో నిర్మాణాత్మక పోటీతత్వం ఉండాలి గానీ, గత ప్రభుత్వంలో కుట్రతత్వం మాత్రమే ఉందని చంద్రబాబు విమర్శించారు. "మేం పరిశ్రమలు తెస్తే, వాళ్లు పారిశ్రామికవేత్తలను తరిమికొట్టారు. ఇప్పుడు మళ్లీ పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి క్యూ కడుతున్నారు. వ్యాన్‌పిక్ వంటి ప్రాజెక్టులను అవినీతితో నాశనం చేసి, ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకున్నారు. ఇప్పుడు సీబీఐ, ఈడీ కేసుల్లో ఇరుక్కున్నారు. మేం రోడ్లు వేస్తే వాళ్లు గుంతలు తవ్వారు. పట్టాదారు పాసుపుస్తకాలపై, సర్వే రాళ్లపై కూడా వాళ్ల బొమ్మలు వేసుకొని రూ.800 కోట్లు దుర్వినియోగం చేశారు" అని ఆరోపించారు. వీటన్నింటినీ సరిచేసి, భూ సమస్యలకు బ్లాక్‌చైన్ టెక్నాలజీతో శాశ్వత పరిష్కారం చూపుతున్నామని తెలిపారు.

**పాలనలో మార్పులు, అభివృద్ధి మంత్రం** తాము కేవలం బటన్ నొక్కి డబ్బులు పంచే ప్రభుత్వం కాదని, ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని చంద్రబాబు అన్నారు. పీ4 కార్యక్రమం ద్వారా మార్గదర్శి కుటుంబాలు, బంగారు కుటుంబాల పేరిట ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. 'ఆరోగ్యం, ఆదాయం, ఆనందం' అనే మూడు సూత్రాలతో 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యాన్ని ప్రజల భాగస్వామ్యంతో సాధిస్తామని చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.

**మోదీ, పవన్‌తో కలిసే హామీ ఇచ్చాం!** 2024 ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రజల వద్దకు వచ్చామని, రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తుచేశారు. ఆ నమ్మకంతోనే ప్రజలు కూటమికి 54% ఓట్లు, 94% సీట్లతో చారిత్రక విజయాన్ని అందించారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని తాము బాధ్యతగా స్వీకరించామని, ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల వరకు అందరూ ప్రజలకు సేవకులే తప్ప పెత్తందారులు కాదని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీపై చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. రైల్వే స్టేషన్‌లో టీ అమ్మిన ఒక సాధారణ కుటుంబానికి చెందిన వ్యక్తి, తన సమర్థతతో దేశ ప్రధాని స్థాయికి ఎదిగారని కొనియాడారు. ప్రజాస్వామ్యంలో ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా మోదీ నిలిచారని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ఎన్నో విజయాలు సాధిస్తోందని, ఆ అవకాశాలను రాష్ట్రం అందిపుచ్చుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. 2024లో లభించిన చారిత్రక తీర్పు వెనుక ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో ఉన్న మైత్రి కీలక పాత్ర పోషించిందని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ కృష్ణప్రసాద్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# 'బైపోల్'లో 'జనసేన' నేను సైతం !

ఈ కోణంలో ఓ వైపు కాంగ్రెస్, మరోవైపు బీఆర్ఎస్ నేతలు ప్రజల్లోకి మరింత గట్టిగా అడుగులు వేసే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి అధికారంలో ఉన్నప్పటికీ, తెలంగాణ విషయంలో బీజేపీ శ్రేణులు ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళ్తున్నాయి. తెలంగాణ అసెంబ్లీ, ఉపఎన్నికల్లో ఎలాంటి పొత్తులు లేకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని బిజెపి తెలంగాణ నాయకత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. గతంలో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల సమయంలో చివరి నిమిషంలో జనసేన తప్పుకుని బీజేపీకి మద్దతు ప్రకటించింది. కానీ ఈసారి కూడా అదే పునరావృతమైతే జనసేన ఇక్కడి క్షేత్రస్థాయి క్యాడర్‌ను తీవ్రంగా నిరాశ పరిచినట్లవుతుంది. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నారు. ఖైరతాబాద్ బరిలో స్వయంగా అభ్యర్థిని దింపితే, బీజేపీతో గ్యాప్ వచ్చే ప్రమాదం ఉంది. పోనీ అభ్యర్థిని నిలబెట్టకుండా బీజేపీకి మద్దతు ప్రకటించి సైలెంట్ అయిపోదామంటే, పొత్తులు వద్దంటున్న బీజేపీకి బలవంతంగా మద్దతు ఇస్తున్నారా? అనే విమర్శలు ఇతర పార్టీల నుంచి కూడా వస్తాయి. అందువల్ల ఉపఎన్నికలో పోటీ చేయడం ద్వారా తెలంగాణలో తమ స్వతంత్ర ఉనికిని చాటుకోవాలా లేదా సంయమనం పాటించాలా అనే ధర్మసందేహంలో పవన్ కళ్యాణ్ ఉన్నారు. హైదరాబాద్ నగరంలో ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ ఆంధ్ర మూలాలు ఉన్న ఓటర్లు, అలాగే పవన్ కళ్యాణ్‌కు విశేషమైన అభిమాన గణం, యువత, బీసీ ఓటు బ్యాంకు గణనీయంగా ఉంది. పవన్ ప్రచారానికి వస్తే ఆ ప్రభావం ఖచ్చితంగా ఓట్లపై పడుతుంది. బిఆర్ఎస్, కాంగ్రెస్‌లపై అసంతృప్తిగా ఉండి, సాంప్రదాయకంగా బిజెపికి పడని ఓటర్లను ఆకర్షించే అవకాశం జనసేనకు ఉంది. ఖైరతాబాద్ వంటి కీలక స్థానంలో పోటీ చేయాలంటే కేవలం గ్లాస్ గుర్తు ఉంటే సరిపోదు.. గట్టి ఆర్థిక, అంగ బలం ఉన్న అభ్యర్థి కావాలి. స్థానికంగా బలం ఉన్న శ్రేణులను లేదా ఇతర పార్టీల నుంచి అసంతృప్త నేతలను ఆకర్షించి అభ్యర్థిగా నిలబెడితేనే పోరు ఆసక్తికరంగా మారుతుంది. ఒకవేళ క్యాండిడేట్‌ను నిలబెడితే, పవన్ కళ్యాణ్ వచ్చి స్వయంగా ప్రచారం చేయాల్సిందే. అలా చేయని పక్షంలో క్యాడర్‌కి తప్పుడు సంకేతాలు వెళ్తాయి. డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కళ్యాణ్, తెలంగాణలో ప్రచారానికి వస్తే వచ్చే రాజకీయ పొలిటికల్ మైలేజ్ అంతా ఇంతా కాదు. ఖైరతాబాద్ ఉపఎన్నిక ప్రకటనతో జనసేన ఒక కీలక మలుపు వద్ద నిలబడింది. పొత్తులతో సంబంధం లేకుండా పోటీ చేసి తమ నిజమైన ఓటు బ్యాంకు ఎంతో తేల్చుకోవడం ఒక మార్గమైతే, బీజేపీతో సామరస్యంగా చర్చించి ఏకాభిప్రాయానికి రావడం మరొక మార్గం. ఏది ఏమైనా, తెలంగాణలో తన సీరియస్‌నెస్‌ను నిరూపించుకోవాలంటే పవన్ కళ్యాణ్ ఈ ఉపఎన్నికను తేలికగా తీసుకోలేరు. ఖైరతాబాద్ బరిలో జనసేన మార్క్ ఎలా ఉండబోతోందో రాబోయే కొన్ని రోజుల్లో తేలిపోనుంది.

# అందరికీ తెలియజేయాల్సిన సంతోషకరమైన సమాచారం ఇది

బాలుడు రామయ్య కథ సుఖాంతమైంది. సోషల్ మీడియాలో వైరల్ అయిన పోస్టులపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తక్షణమే స్పందించారు. ఆయన ఆదేశాలతో రంగంలోకి దిగిన జిల్లా యంత్రాంగం, బాలుడిని క్షేమంగా గుర్తించి తల్లిదండ్రుల చెంతకు చేర్చింది. ఈ విషయాన్ని మంత్రి లోకేశ్ స్వయంగా వెల్లడించారు. ఇది అందరికీ అత్యవసరంగా తెలియజేయాల్సిన సంతోషకరమైన సమాచారం అని పేర్కొన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గొర్రెల కాపరిగా ఉన్న రామయ్య అనే బాలుడు కనిపించడం లేదంటూ నిన్నటి నుంచి సామాజిక మాధ్యమాల్లో పోస్టులు విస్తృతంగా ప్రచారమయ్యాయి. ఈ విషయం తన దృష్టికి రావడంతో తాను ఎంతో కలత చెందానని మంత్రి లోకేశ్ తెలిపారు. "మీ అందరి ప్రార్థనలు ఫలించాయి. బాలుడు రామయ్యను సురక్షితంగా ఇంటికి తీసుకొచ్చాం" అని ఆయన పేర్కొన్నారు.

నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాంశు శుక్లా నేతృత్వంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, బాలుడి ఆచూకీని వేగంగా కనుగొన్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా రామయ్య కుటుంబానికి మంత్రి లోకేశ్ పలు హామీలు ఇచ్చారు. బాలుడిని రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించి, చదువు చెప్పిస్తామన్నారు. అనారోగ్యంతో ఉన్న రామయ్య తండ్రికి మెరుగైన వైద్యం, తల్లికి స్వయం ఉపాధి కల్పిస్తామని తెలిపారు.

అంతేకాకుండా, ఆ కుటుంబానికి ఇల్లు కూడా మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సమాచారాన్ని తన దృష్టికి తెచ్చిన ప్రతి ఒక్కరికీ, బాలుడిని వెతికి పట్టుకోవడంలో వేగంగా స్పందించిన కలెక్టర్ హిమాంశు శుక్లాతో పాటు ఇతర అధికారులకు, సిబ్బందికి లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. బాలుడు తన తల్లిదండ్రులతో సంతోషంగా ఉన్న వీడియోను కూడా ఆయన సోషల్ మీడియాలో పంచుకున్నారు.

# రెండు డీఏలు మంజూరు

తెలంగాణలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో గురువారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉద్యోగ సంఘాలు, జేఏసీ నాయకులతో ఇటీవల జరిపిన చర్చల అనంతరం ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు.. రాష్ట్రంలో ఉద్యోగులకు, పింఛనుదారులకు నిలిచిపోయిన పెండింగ్ కరువు భత్యాల్లో రెండు విడతల డీఏల విడుదలకు కేబినెట్ అధికారిక ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు , రిటైర్డ్ పెన్షనర్లకు వేతనాల పరంగా పెద్ద ఊరట లభించనుంది. కేబినెట్ నిర్ణయాల ప్రకారం.. ఉద్యోగులకు 3.64 శాతం , 2.74 శాతం చొప్పున మొత్తం రెండు డీఏలను మంజూరు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా ఒక డీఏను త్వరలోనే రాబోయే జీతాలతో కలిపి పంపిణీ చేయనుండగా, మరో డీఏను రాబోయే పండుగలు, తదుపరి షెడ్యూల్ ప్రకారం విడుదల చేయనున్నారు. అంతేకాకుండా, ఉద్యోగులు , పెన్షనర్లకు సంబంధించిన సుమారు రూ. 10,000 కోట్ల పాత జీపీఎఫ్, గ్రాట్యుటీ, మెడికల్ బిల్లుల బకాయిలను ప్రతి నెలా క్రమం తప్పకుండా విడుదల చేస్తూ రాబోయే కాలంలో పూర్తిగా చెల్లించేలా బడ్జెట్ కేటాయింపులపై స్పష్టమైన కార్యాచరణకు అంగీకారం తెలిపింది. డీఏల విడుదలతో పాటు పే రివిజన్ కమిషన్ నివేదిక అమలుపై కూడా కేబినెట్ భేటీలో విస్తృతంగా చర్చించారు. పీఆర్సీ కమిటీ అందించే తుది నివేదికను పరిశీలించి, వీలైనంత త్వరగా కొత్త వేతన సవరణపై నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగ సంఘాల విన్నపాలను సానుకూలంగా పరిశీలించి ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం వెల్లడించింది. కేబినెట్ తీసుకున్న ఈ నిర్ణయంపై ఉద్యోగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల అంశాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి, పరిపాలనా సంస్కరణలపై కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో ధరణి పోర్టల్ స్థానంలో తీసుకురానున్న కొత్త భూపరిపాలన వ్యవస్థ, నిషేధిత భూముల జాబితా సమీక్ష , రైతులకు సంబంధించిన పలు సంక్షేమ పథకాల అమలుపై సభలో చర్చ జరిగింది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులకు సంబంధించి వివిధ నిధుల మంజూరుకు మంత్రివర్గం అమోదముద్ర వేసింది. గురువారం నాటి కేబినెట్ సమావేశం బహుళ ప్రాధాన్యత కలిగిన నిర్ణయాలతో ముగిసింది. దసరా, దీపావళి పండుగల వేళ విడుదలైన రెండు డీఏల నిర్ణయం ప్రభుత్వ ఉద్యోగ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ నిర్ణయానికి సంబంధించిన పూర్తి వివరాలు, చెల్లింపుల షెడ్యూల్ , అర్హతలతో కూడిన అధికారిక జీవోలు ఆర్థిక శాఖ ద్వారా త్వరలోనే వెలువడనున్నాయి. ఎల్ నినోను ఎదుర్కోవడంపై కేబినెట్ లో చర్చించారు. సబ్ కమిటీని నియమించనున్నారు. కేంద్రాన్ని సాయం అడగాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉన్నందున కరవు మండలాలను ప్రకటించి తగిన సాయం అందించాలని కేంద్రాన్ని తెలంగాణ కేబినెట్ కోరింది. త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడంతో పాటు దిల్లీకి మంత్రుల బృందం వెళ్లి కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా సుమారు 7,800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తికి మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డీఏలను రాష్ట్ర మంత్రివర్గం మంజూరు చేసింది. తెలంగాణ డిజిటల్ మీడియా అడ్వర్టైజింగ్ పాలసీని మంత్రివర్గం ఆమోదించింది. వివిధ కేటగిరీల్లోని భూముల క్రమబద్ధీకరణ కోసం కొత్తగా దరఖాస్తులు స్వీకరించేందుకు వచ్చే మంత్రివర్గ సమావేశంలో చర్చించాలని నిర్ణయింది. రాష్ట్రంలో ఎల్?నినో పరిస్థితులపై కేబినెట్?లో సుదీర్ఘ చర్చ జరిగింది. రాష్ట్రంలో ఈ ఏడాది సుమారు 17 శాతం వర్షపాతం లోటు నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 235 మండలాల్లో తీవ్ర వర్షాభావంతో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. కరువు ప్రాంతాల్లో తక్షణం చేపట్టాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీకి సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నివేదిక వచ్చిన తర్వాత అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రివర్గంలో నిర్ణయించారు. అఖిల పక్షంతో పాటు రైతు సంఘాలు, వివిధ రంగాల నిపుణులతో భేటీలు ఏర్పాటు చేసి ఉపశమన చర్యలపై సలహాలు సూచనలు స్వీకరించాలని సీఎం తెలిపారు. కరువు మండలాలు ప్రకటించడంతో పాటు.. రాష్ట్రానికి తగిన సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి క్యాబినెట్ విజ్ఞప్తి చేసింది. ఎల్‌నినో పరిస్థితులతో గణనీయంగా పెరిగిన విద్యుత్తు వినియోగంపై కేబినెట్ చర్చించింది. రాష్ట్రంలో సాధారణంగా రోజుకు 15వేల మెగావాట్ల విద్యుత్తు వినియోగం ఉండగా ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో 19 వేల 892 మెగావాట్ల డిమాండ్ కు చేరింది. ఈ నేపథ్యంలో డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్తు ఉత్పత్తి, సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎక్కడా కోతల్లేకుండా సరఫరా చేసేందుకు అవసరమైనంత విద్యుత్తును సమకూర్చుకోవాలని, అవసరమైన మేరకు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. భవిష్యత్తు డిమాండ్, అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్తగా పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి, విద్యుత్తు సమీకరణపై దృష్టి పెట్టాలని నిర్ణయించింది. దాదాపు 7 వేల 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి లక్ష్యంగా యూనిట్లు నెలకొల్పేందుకు ఆమోదం తెలిపింది. ఈ సీజన్‌లో సుమారు 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉంటుందని పౌరసరఫరాల శాఖ అంచనా వేసింది. అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు, సిబ్బంది, మౌలిక వసతులను సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్‌నినో పరిస్థితులు, ఉష్ణోగ్రతల ప్రభావంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగినట్లు కేబినెట్‌లో చర్చించారు. తెలంగాణలో సాధారణంగా రోజువారీ విద్యుత్ వినియోగం సుమారు 15 వేల మెగావాట్ల వరకు ఉండగా.. ఈ సీజన్‌లో పీక్ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరింది. గత ఏడాది గరిష్ఠ డిమాండ్ 16,613 మెగావాట్లుగా ఉంది. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని కేబినెట్ నిర్ణయించింది. అవసరమైన విద్యుత్‌ను కొనుగోలు చేయడంతో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని కొత్త విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో మొత్తం 7,800 మెగావాట్ల కొత్త విద్యుత్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేసేందుకు కేబినెట్ నిర్ణయించింది. ఇందులో 3,000 మెగావాట్ల సోలార్ విద్యుత్, 4,000 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, 800 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పోటీ బిడ్డింగ్ విధానంలో ఈ ప్రాజెక్టులను చేపట్టాలని నిర్ణయించారు. భవిష్యత్‌లో విద్యుత్ డిమాండ్ పెరిగినా సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ పనులను వేగవంతం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపట్టనున్నారు. కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో సమీకృత పండ్ల మార్కెట్ నిర్మించేందుకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. జూన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.


# ప్రకటన

ఇందు మూలముగా అందరికీ తెలియజేయడం ఏమనగా J V సత్యనారాయణ SON OF రంగయ్య, మూల సాగరం నంద్యాల అను నేను 2026 సెప్టెంబర్ 29 న నంద్యాల టెక్కే ప్రాంతంలోని జిరాక్స్ సెంటర్ వద్ద నా ఒరిజినల్ SSC మార్క్స్ మెమో( నెంబర్ AA595781) మరియు నా EX ARMY ID కార్డు నెంబర్ (6764052) ధ్రువీకరణ పత్రాలు పోగొట్టుకున్నాను. దయచేసి సదరు మార్క్ లిస్ట్, ఐడి కార్డు ఎవరికి అయినా దొరికిన యెడల అందజేయగలరు.

ఇట్లు J V సత్యనారాయణ మొబైల్ నెంబర్ 9502854776


# యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు" అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు. యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేడుక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి ఇది నిలువుటద్దం. ఈ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సివిల్ సర్వీసుల చరిత్రను, మహనీయుల సేవలను మోదీ గుర్తుచేసుకున్నారు. "1920లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ ఆయన సంస్కృతంలో పేపర్ రాశారని ఇక్కడి గ్యాలరీలో చూశాను. అదేవిధంగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని నడపడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర భారతానికి అవసరమైన 'ఉక్కు చట్రాన్ని' (స్టీల్ ఫ్రేమ్) సర్దార్ పటేల్ అందించారు. ఈ సంస్థను దేశానికి ఒక ప్రధాన స్తంభంగా తీర్చిదిద్దారు" అని మోదీ వివరించారు. 1926 అక్టోబర్ 1న పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా ప్రారంభమైన ఈ సంస్థ, శతాబ్ద కాలంలో ఎన్నో మార్పులకు లోనై స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా రూపుదిద్దుకుందని ప్రధాని గుర్తుచేశారు. గతేడాది అక్టోబర్ 1న ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు ఈ కార్యక్రమంతో ముగిశాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు, సభ్యులు, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, విద్యావేత్తలు, యూపీఎస్సీ అధికారులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 4న తెలంగాణలో అమిత్ షా పర్యటన

దిశా నిర్దేశం చేసింది. ఈ క్రమంలోనే కేంద్ర హోంమంత్రి అమిత్ షా అక్టోబర్ 4న తెలంగాణలో పర్యటించనున్నారు. అమిత్ షా పర్యటన కేవలం అధికారిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటుగా భవిష్యత్ వ్యూహాలకు కీలకంగా మారుతోంది. కాంగ్రెస్ - బీఆర్ఎస్ లక్ష్యంగా అమిత్ షా తెలంగాణలో పార్టీ నేతలకు ఇప్పటికే దిశా నిర్దేశం చేసారు. కేంద్ర మంత్రులు తరచూ తెలంగాణలో పర్యటిస్తూ... ప్రత్యేకంగా తటస్థులతో మమేకం కావాలని పార్టీ ఆదేశించింది. కాగా, తెలంగాణలో పార్టీ కార్యాచరణ పైన ఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, రాష్ట్ర నాయకత్వానికి ఇప్పటికే దిశానిర్దేశం చేశారు. తెలంగాణలో ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రజా వ్యతిరేకతను అనుకూలంగా మలుచుకోవడానికి "సడక్ సే సదన్ తక్" కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే అమిత్ షా పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటనలో అమిత్ షా కరీంనగర్, మెదక్ జిల్లాలలో పర్యటించనున్నారు. కరీంనగర్‌లోని ప్రతిమ కాలేజ్ లో జరిగే కార్యక్రమంలో ఆయన పాల్గొనున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడమే ప్రధాన లక్ష్యంగా అమిత్ షా పర్యటన సాగనుందని పార్టీ నేతలు చెబుతున్నారు. అమిత్ షా పర్యటన ద్వారా పార్టీ క్యాడర్‌లో జోష్ నింపాలని, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లోకి గట్టిగా తీసుకెళ్లాలని వ్యూహం సిద్దం చేస్తున్నారు. దీంతో, అమిత్ షా పర్యటన పైన రాజకీయంగా ఆసక్తి నెలకొంది.

# చెక్‌పవర్ పై ప్రభుత్వం కీలక నిర్ణయం

పంచాయతీల్లో చెక్కుల చెల్లింపులు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారులకు (డీపీఓ) ప్రభుత్వం స్పష్టమైన సూచనలు చేసింది. కొత్త ఆదేశాల ప్రకారం.. గ్రామ పంచాయతీల్లో బిల్లుల చెల్లింపులకు సంబంధించిన చెక్కులపై ఉప సర్పంచ్ సంతకం చేయాల్సి ఉంటే.. కారణం లేకుండా వాటిని పెండింగ్‌లో పెట్టకూడదని తెలిపింది. తగిన కారణం లేకుండా ఏడు రోజులకు మించి సంతకం చేయకుండా జాప్యం చేస్తే సంబంధిత జిల్లా కలెక్టర్ దానిపై విచారణ చేపట్టాల్సి ఉంటుంది. విచారణలో ఉప సర్పంచ్ ఉద్దేశపూర్వకంగానే చెక్కులపై సంతకం చేయకుండా బిల్లుల చెల్లింపులను అడ్డుకున్నట్లు తేలితే.. నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీంతో కేవలం వ్యక్తిగత విభేదాలు, ఇతర కారణాలతో పంచాయతీ నిధుల చెల్లింపులు నిలిచిపోకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. చెక్కులపై సంతకం విషయంలో అనవసర జాప్యం కొనసాగి.. పంచాయతీ అభివృద్ధి పనులు, బిల్లుల చెల్లింపులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడితే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇలాంటి సందర్భాల్లో ఉప సర్పంచ్‌కు ఉన్న జాయింట్ చెక్ పవర్‌ను తొలగించి.. ఆయన స్థానంలో అధికారుల్లో ఒకరికి జాయింట్ చెక్ పవర్ కల్పించేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. పంచాయతీ కార్యదర్శి, ఎంపీఓ లేదా ఎంపీడీవోలో ఒకరికి ఉప సర్పంచ్ స్థానంలో జాయింట్ చెక్ పవర్ ఇచ్చే అవకాశం ఉంటుంది. తద్వారా చెక్కుల చెల్లింపులు ఆగిపోకుండా పంచాయతీ నిధుల వినియోగం కొనసాగించేందుకు వీలు కలుగుతుంది. గ్రామ పంచాయతీల్లో రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం, తాగునీరు వంటి అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు సకాలంలో జరగడం కీలకం. అయితే కొన్ని చోట్ల సర్పంచ్, ఉప సర్పంచ్‌ల మధ్య తలెత్తుతున్న విభేదాలు చెక్కులపై సంతకాల విషయంలో సమస్యలకు దారితీస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాజా మార్గదర్శకాలను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఒకవైపు ఉప సర్పంచ్‌కు తన అభ్యంతరాలను తెలియజేసే అవకాశం ఉండేలా.. మరోవైపు కారణం లేకుండా సంతకాలు నిలిపివేసి పంచాయతీ కార్యకలాపాలను స్తంభింపజేయకుండా చర్యలు తీసుకునేలా నిబంధనలను స్పష్టం చేశారు. తాజా ఆదేశాలతో ఇకపై చెక్కులపై సంతకాల విషయంలో తలెత్తే వివాదాలను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఏడు రోజులకు మించి కారణం లేకుండా చెక్కులు పెండింగ్‌లో ఉంటే విచారణ చేపట్టి.. ఉద్దేశపూర్వక జాప్యం జరిగిందా లేదా అన్నది తేల్చాల్సి ఉంటుంది. విచారణ తర్వాత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు.. అవసరమైన సందర్భాల్లో ప్రత్యామ్నాయ అధికారికి జాయింట్ చెక్ పవర్ అప్పగించేలా చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో గ్రామ పంచాయతీల్లో బిల్లుల చెల్లింపుల ప్రక్రియ వేగవంతం కావడంతో పాటు.. చెక్ పవర్ విషయంలో తలెత్తుతున్న వివాదాలకు పరిష్కారం లభించే అవకాశం ఉంది.

# దేవుళ్లపై మాట్లాడితే ప్రజల మద్దతు రాదు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పరమేశ్వరుడు పేదల దేవుడని, శ్రీరాముడు ధనికుల దేవుడని సీఎం చేసిన వ్యాఖ్యలు మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి తన వ్యాఖ్యలతో ఏకంగా దేవుళ్లను కూడా రాజకీయాల్లోకి లాగారని కిషన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. శివుడు, రాముడి పేర్లతో చేసిన ఈ వ్యాఖ్యలు యావత్ హిందూ సమాజాన్ని అవమానించేలా ఉన్నాయని, హిందువుల మధ్య అనవసర గొడవలు పెట్టే ప్రయత్నమని అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కనపెట్టి, ఇలాంటి కొత్త వివాదాలను ముందుకు తెస్తోందని ఆరోపించారు. ప్రజలను విభజించడం కాంగ్రెస్ పార్టీకి ఎప్పటినుంచో ఉన్న అలవాటు అని ఆయన వ్యాఖ్యానించారు

# పరిశుభ్రతలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి






## ప్రజలకు మంత్రి టి.జీ. భరత్ పిలుపు సంకల్ బాగ్ వద్ద 'ఒక రోజు ఒక గంట ఒకే తాటిపై' కార్యక్రమం

**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు నగరంలో పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిసరాల స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జీ. భరత్ పిలుపునిచ్చారు. గురువారం సంకల్ బాగ్ తుంగభద్ర నది ఒడ్డున స్వచ్ఛతా హి సేవా2026లో భాగంగా "ఒక రోజు ఒక గంట ఒకే తాటిపై" (ఏక్ దిన్ ఏక్ ఘంటా ఏక్ సాథ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి మంత్రి టి.జీ. భరత్ చీపురు పట్టుకుని పరిసరాలను స్వయంగా పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పరిశుభ్రత కేవలం పారిశుద్ధ్య సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు భాగస్వామిగా మారినప్పుడే పరిశుభ్రమైన నగరం సాధ్యమవుతుందని అన్నారు. మన వీధి, మన ప్రాంతం, మన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని కోరారు. పరిశుభ్రతపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. కర్నూలును పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరమన్నారు. కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి సారించి, పలు కార్యక్రమాలను చేపడుతోందన్నారు. అయితే ప్రజల భాగస్వామ్యం సైతం ఎంతో కీలకమని, ప్రజల సహకారంతో పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లవచ్చని తెలిపారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణపై ప్రతి నెల ప్రజల సంతృప్తి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, తడిపొడి చెత్తను వేర్వేరుగా అందించి పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని సూచించారు.

ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇతరులకు కూడా పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని కోరారు. "మన నగరం మన బాధ్యత" అనే భావనతో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కర్నూలును పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, ఏఈ వైష్ణవి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, స్వచ్ఛ సర్వేక్షన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందిస్తాం

### 12వ యూనిట్ కన్వీనర్ మహేష్ యాదవ్



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఉన్న అర్హులందరికీ కూడా త్వరలోనే పింఛన్లు అందిస్తారని 12వ యూనిట్ కన్వీనర్ మహేష్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఆదోని మండల పరిధిలో నెట్టేకల్ గ్రామంలో మహేష్ యాదవ్ పింఛన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్ తో ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రన్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఒకటో తారీకు పింఛన్ అందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఆదోని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు మరియు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడుల ఆధ్వర్యంలో ఇప్పటికే అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా పింఛన్ మంజూరు కు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని వాటిని కూడా త్వరలో ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. నెట్టెకల్ గ్రామ అభివృద్ధి కోసం మీనాక్షి నాయుడు మరియు ఉమాపతి నాయుడు అదేవిధంగా యువ నాయకులు భూపాల్ చౌదరి, మారుతి నాయుడు, సిద్ధార్థ నాయుడు లు ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. ఇప్పటికే గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుండి ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టామని తెలిపారు. త్వరలోనే గ్రామంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 72వ బూత్ ఇంచార్జ్ రవీంద్ర సింగ్, టిడిపి నాయకులు మహానంది రెడ్డి, టిడిపి యువ నాయకులు వీరారెడ్డి యాదవ్, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సేవలో కూటమి ప్రభుత్వం . ఇందిరా నగర్ లో పెన్షన్ పంపిణీ.

### వార్డు ఇన్చార్జ్ అడ్వకేట్ రామకృష్ణ ఆధ్వర్యంలో



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోని టిడిపి ఇంచార్జి శ్రీ ఎ మీనాక్షి నాయుడు అన్న గారి ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు గారు, రంగస్వామి నాయుడు గారు మరియు ఇందిరా నగర్ టిడిపి ఇంచార్జి ఐ సి రామకృష్ణ సర్టిఫికెట్ ఆధ్వర్యంలో " పేదల సేవలో కూటమి ప్రభుత్వం " అక్టోబర్ నెల పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ శంకర్ స్వామి, వలి, కృష్ణ మేస్త్రి, శాంతమూర్తి, రంగన్న, గౌస్,సోమప్ప, బాలరాజు, అంజి, శివ,శరభ, కుబేర్, రాజేష్, రామకృష్ణ, రాజుభాస్కర్, కిషోర్, హరి పాల్గొన్నారు.

# శ్రీవారిని కాలినడకన వెళ్లి దర్శనం చేసుకున్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు.





**తిరుపతి . అక్టోబర్ 01 . (నంది పత్రిక ):** నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి ఆమె భర్త డాక్టర్ శివచరణ్ రెడ్డి లు గురువారం తెల్లవారుజామున వి ఐ పి బ్రేక్ దర్శనం ద్వారా శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకున్నారు. బుధవారం సాయంత్రం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు తిరుపతి చేరుకొని అలిపిరి మెట్ల మార్గం ద్వారా కాలినడకన తిరుమల చేరుకొని గురువారం తెల్లవారుజామున శ్రీవారికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భర్త డాక్టర్ శివచరణ్ రెడ్డి తలనీలాలు సమర్పించుకొని వి ఐ పి బ్రేక్ దర్శనం ద్వారా శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శనం చేసుకొని, శ్రీవారి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# శిరివెళ్ల నూతన సీఐగా ఎనమల ప్రవీణ్ కుమార్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

### శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత.. ప్రజలకు అందుబాటులో ఉంటా: సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి






**శిరివెళ్ల :-(నంది పత్రిక)** నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా ఎనమల ప్రవీణ్ కుమార్ రెడ్డి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన పత్తికొండలో సీఐగా,మహానంది కర్నూలు ప్రాంతంలో ఎస్సైగా విధులు నిర్వహించిన అనుభవంతో శిరివెళ్ల సీఐగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి పోలీసు సిబ్బందితో సమావేశమై శిరివెళ్ల సర్కిల్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితి, పెండింగ్ కేసులు,నేరాల నియంత్రణ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.

**ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ..** ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని,సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలో నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, మహిళలు మరియు బాలల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలు,పోలీసుల మధ్య సమన్వయంతో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తామని సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అనంతరం సీఐని పోలీసు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# బోర్డు సమావేశానికి అధ్యక్షత వహించిన ఏపీ సీడ్స్ చైర్మన్ సుబ్బారెడ్డి



**డోన్ : నంది పత్రిక అక్టోబర్ 1** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీ సీడ్స్) 228వ బోర్డు సమావేశం గురువారం విజయవాడలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఏపీ సీడ్స్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బోర్డు సభ్యులు, సంబంధిత అధికారులు హాజరయ్యారు. సమావేశంలో 228వ బోర్డు సమావేశ అజెండాలో పొందుపరిచిన వివిధ అంశాలపై సభ్యులు చర్చించారు. సంస్థ కార్యకలాపాలు, విత్తనాల ఉత్పత్తి, రైతులకు నాణ్యమైన విత్తనాల అందుబాటు తదితర అంశాలకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించినట్లు తెలిపారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను సకాలంలో అందించడంతో పాటు సంస్థ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించే అంశాలపై సమావేశంలో చర్చ జరిగినట్లు పేర్కొన్నారు. బోర్డు నిర్ణయాలకు అనుగుణంగా సంస్థ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని చైర్మన్ సుబ్బారెడ్డి సూచించినట్లు తెలిపారు.

# నంద్యాల మండలం పోలూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి



**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 01 ( నంది పత్రిక )**నంద్యాల మండలం పోలూరు గ్రామంలో లబ్ధిదారుకు స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్ అందజేసిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ... ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు దక్కిందని అన్నారు ... అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ... ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని ... టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు అక్టోబర్ 1 వ తేదీన నంద్యాల మండలం పోలూరు గ్రామంలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అనంతరం పింఛన్ లబ్ధిదారులకు అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలూరు గ్రామ టిడిపి నాయకులు పైరెడ్డి జోజీ రెడ్డి, జయ చంద్రారెడ్డి , కిరణ్ కుమార్ రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మండలం టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, అర్ఫాత్ బాషా, అబ్దుల్లా, రామిరెడ్డి , హుస్సేన్ బాషా, అలీ అక్బర్ , ఖాదర్ బాషా, రాజా రెడ్డి , అర్షద్ బాషా, భూపాల్ రెడ్డి, అరుణ, సునీత మరియు ఎమ్మార్వో శ్రీవాణి, ఎంపీడీవో సుగుణ శ్రీ , అధికారులు , సచివాలయ సిబ్బంది , టిడిపి నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు , ప్రజలలు తదితరులు పాల్గొన్నారు



# పింఛన్లను పంపిణీ చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూల్ సిటీ నందిపత్రిక** నెలనెలా సకాలంలో పించన్లు అందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పేదింటి పెద్ద కొడుకులా నిలుస్తున్నారని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ డబ్బులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్ల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసిందని, పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కల్లూరు మండలం వీకర్ సెక్షన్ కాలనీ సన్రైజ్ స్కూల్ లైన్ లో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధి దారులకు పెన్షన్ పంపిణీ చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ,49 వ వార్డు ఇన్చార్జి ఇంచార్జి సుతారు రాఘవేంద్ర, సీనియర్ నాయకులు ఇమ్మనియల్ (గిడ్డయ్య), బూత్ ఇన్చార్జిలు వెంకటేష్, బాలకృష్ణ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం



**డోన్ : నంది పత్రిక అక్టోబర్ 1:** మహాయోగి రామచంద్ర మాలిక్ బాబా సంస్థాన్ ఆధ్వర్యంలో చేపట్టనున్నకళ్యాణ మండపం నిర్మాణానికి బాబా భక్తుడు, ఎల్ఐసీ ఏజెంట్ టి.సి. రాముడు రూ.2 లక్షల విరాళాన్ని అందించారు. గురువారం రామచంద్ర మాలిక్ బాబా వారి కమిటీ సభ్యులకు ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టి.సి. రాముడు మాట్లాడుతూ మహాయోగి రామచంద్ర మాలిక్ బాబా పట్ల తనకున్న భక్తి, విశ్వాసంతో సంస్థాన్ అభివృద్ధి కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ మండపం నిర్మాణం పూర్తయితే బాబా భక్తులకు, స్థానిక ప్రజలకు వివాహాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కళ్యాణ మండపం నిర్మాణానికి భక్తులు, దాతలు ముందుకు వచ్చి తమవంతు సహకారం అందించాలని కమిటీ సభ్యులు కోరారు. రూ.2 లక్షల విరాళం అందించిన టి.సి. రాముడిని కమిటీ సభ్యులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బాబా భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పోలూరులో ఘనంగా 'పల్లె పండుగ 3.0'

**- సీసీ రోడ్ల శంకుస్థాపన, మినీ గోకులం షెడ్లను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్**





**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 01 ( నంది పత్రిక )** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు . గురువారం నంద్యాల మండలం పోలూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం మరియు జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) సంయుక్త ఆధ్వర్యంలో 'పల్లె పండుగ 3.0' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు. మినీ గోకులం షెడ్ల ప్రారంభం: 'వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్గార్ అజీవికా మిషన్ గ్రామీణ్' (వీబీ - జిఆర్ఏఎం జి ) పథకంలో భాగంగా గ్రామంలో నిర్మించిన మినీ గోకులం షెడ్లను మంత్రి ఫరూక్ ప్రారంభించారు. పాడి రైతుల సంక్షేమానికి, పశువుల సంరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు.నూతన సీసీ రోడ్లు, కాలువలకు శంకుస్థాపన: గ్రామంలో అంతర్గత రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులకు మంత్రి ఫరూక్ శాస్త్రోక్తంగా భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు నిధుల కొరత లేకుండా చూస్తున్నామని, ప్రతి గ్రామాన్ని స్వయం సమృద్ధి దిశగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నాణ్యతతో కూడిన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పోలూరు గ్రామ టిడిపి నాయకులు పైరెడ్డి జోజీ రెడ్డి, జయ చంద్రారెడ్డి , కిరణ్ కుమార్ రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మండలం టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, అర్ఫాత్ బాషా, అబ్దుల్లా, రామిరెడ్డి , హుస్సేన్ బాషా, అలీ అక్బర్ , ఖాదర్ బాషా, రాజా రెడ్డి , అర్షద్ బాషా, భూపాల్ రెడ్డి, అరుణ, సునీత మరియు ఎమ్మార్వో శ్రీవాణి, ఎంపీడీవో సుగుణ శ్రీ , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులు, సచివాలయ సిబ్బంది , స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# గ్యార్మీ కార్యక్రమానికి హాజరైన మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి



**డోన్ : నంది పత్రిక అక్టోబర్ 1** బేతంచేర్ల మండలం బలపాలపల్లె గ్రామంలో సీనియర్ టిడిపి నాయకులు పోలూరు రాఘవరెడ్డి ఆహ్వానం మేరకు నిర్వహించిన గ్యార్మీ కార్యక్రమానికి ధర్మవరం యువ నాయకుడు మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఆయనకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ అధినేత నాయకత్వాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలకు యువత చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు. గ్రామాల్లో పార్టీకి మరింత బలం చేకూర్చేందుకు కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని కోరారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బేతంచేర్ల టిడిపి నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం నాయకులు, కార్యకర్తలు పరస్పరం పార్టీ అభివృద్ధిపై చర్చించారు.

## కలెక్టర్‌ను కలిసిన అఖిలభారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రజక



**గోస్పాడు: (నంది పత్రిక)** నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గారిని అఖిలభారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రజక కలిసి రజకుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం రజక మాట్లాడుతూ రజకులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రజకులకు కేటాయించిన భూములు కూడా ఆక్రమణలకు గురవుతున్నాయని తెలిపారు.రజకులపై జరుగుతున్న దాడులు,వారి భూముల ఆక్రమణలపై అధికారులు వెంటనే స్పందించి, బాధితులకు తగిన న్యాయం చేయాలని ఆయన జిల్లా కలెక్టర్‌ను కోరారు. రజకుల సమస్యలను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

**మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి పోలూరు గ్రామంలో ప్రజల నుంచి అర్జీల స్వీకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని స్పష్టీకరణ**

**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 01 ( నంది పత్రిక )** ప్రజల సమస్యలను గుర్తించి, వాటిని సత్వరమే పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు . నంద్యాల మండలం పోలూరు గ్రామంలో గురువారం నాడు ప్రజా సమస్యల వినతుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలు, రైతులు తమ సమస్యలపై సమర్పించిన వినతిపత్రాలను (అర్జీలను) వారు స్వయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలు, ప్రజలు ఎదుర్కొంటున్న వ్యక్తిగత మరియు సామూహిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిర్దేశిత గడువులోగా త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు . అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీవాణి , ఎంపీడీవో సుగుణ శ్రీ, పోలూరు గ్రామ టిడిపి నాయకులు పైరెడ్డి జోజీ రెడ్డి, జయ చంద్రారెడ్డి , కిరణ్ కుమార్ రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మండలం టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, అర్ఫాత్ బాషా, అబ్దుల్లా, రామిరెడ్డి , హుస్సేన్ బాషా, అలీ అక్బర్ , ఖాదర్ బాషా, రాజా రెడ్డి , అర్షద్ బాషా, భూపాల్ రెడ్డి, అరుణ, సునీత , స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శిరివెళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్ రెడ్డి

**ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ని మర్యాదపూర్వకంగా కలిశారు.**



**శిరివెళ్ల:-(నంది పత్రిక)**ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత రాజకీయ, సామాజిక పరిణామాలను దృష్టిలో ఉంచుకుని శిరివెళ్ల సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సేవలు అందిస్తూ పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగేలా పనిచేయాలని కోరారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తామని సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేకు తెలిపారు.

## ప్రతి నెల మొదటి తారీఖున అవ్వతాతలను కన్నకొడుకులా ఆదుకుంటున్న చంద్రన్న ప్రభుత్వం: ఫిరోజ్



**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 1 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని వీసీ కాలనీదేవనగర్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ పాల్గొని లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి స్వయంగా పెన్షన్ల మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండీ ఫిరోజ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేయలేని పనిని చంద్రన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి నెల నుంచే అమలు చేసి, అవ్వతాతలకు కన్నకొడుకులా అండగా నిలిచిందని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు పెంచిన పెన్షన్ల ద్వారా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. అదే విధంగా వైసీపీ నాయకులు ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై పోరాడకుండా తెలుగుదేశం పార్టీపై అసత్య ప్రచారాలు, రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. అయితే ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, ఇటువంటి అసత్య ప్రచారాలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించనున్నారని ఫిరోజ్ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## నూతన సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన : ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర



**శిరివెళ్ల:-(నంది పత్రిక)** శిరివెళ్ల మండల నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డినీ స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో గురువారం నాడు శ్రీ సర్వ నరసింహస్వామి ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్ర మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ రేచర్ల నాగేంద్ర మాట్లాడుతూ, సమర్థుడైన అధికారి సీఐ. ప్రవీణ్ కుమార్ రెడ్డి రాకతో శిరివెళ్ల సర్కిల్ లో శాంతి భద్రతలు మరింత మెరుగుపడతాయని, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందుతాయని ఆయన తెలిపారు. నూతన సీఐ.ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తన పరిధిలో నేరాల నియంత్రణకు కఠినంగా వ్యవహరిస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాననీ,ఆలయ చైర్మన్ తనను కలవడం సంతోషంగా ఉందని, ఆలయ అభివృద్ధికి పోలీస్ శాఖ తరపున సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## పోరుమామిళ్ల సీఐగా ఆర్.జె. సుబ్రహ్మణ్యం బాధ్యతలు





**పోరుమామిళ్ల, అక్టోబర్ 01 ( నంది పత్రిక ):** పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి ఐ )గా ఆర్.జె. సుబ్రహ్మణ్యం గురువారం బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల జిల్లా ట్రాఫిక్ సీఐగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది, పలువురు ప్రముఖులు నూతన సీఐకి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. గంజాయి, అక్రమ మద్యం, జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చేవారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ. కార్యక్రమం.

**పాల్గొన్న టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య.**



**బేతంచెర్ల అక్టోబర్ 01 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామపంచాయతీ పరిధిలో, అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమం గురువారం నాడు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.ఫజుల్ రహిమాన్,డిప్యూటీ ఎంపీడీవో బి.మల్లికార్జున, టిడిపి మండల కన్వీనర్ & శ్రీ మద్దిలేటిలక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానం ధర్మ కర్తల మండలి చైర్మన్, ఉన్నం ఎల్ల నాగయ్య, పంచాయతీ అభివృద్ధి అధికారి (పీడీఓ ),సచివాలయ సిబ్బంది పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అధికారులు లబ్ధిదారులతో మాట్లాడి,పింఛన్ల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రత పింఛన్లు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.పింఛన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా నిర్వహించడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## షైదుబాయ్ ఘటన.. పైలట్ స్మిత్ మచ్చర్ యూఏఈకి ఎయిర్‌లిఫ్ట్

షైదుబాయ్ విమానం కాక్‌పిట్‌లో జరిగిన దాడిలో గాయపడిన భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం యూఏఈకు ఎయిర్‌లిఫ్ట్ చేశారు. దుబాయ్-ఇజ్రాయెల్ విమానంలో కో-పైలట్ దాడికి దిగిన అనంతరం, ఆ విమానం సౌదీ అరేబియాలో సురక్షితంగా ల్యాండ్ అయిన విషయం విదితమే. విమానం ల్యాండ్ అయిన వెంటనే కెప్టెన్ మచ్చర్‌ను అక్కడి సైనిక ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. ప్రస్తుతం ఆయనను తదుపరి వైద్యం కోసం యూఏఈకి తరలించగా, స్మిత్ మచ్చర్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయం.

# శ్రీబాగ్ స్ఫూర్తిని అమలు చేయండి.. రాయలసీమకు న్యాయం చేయండి!



నంద్యాలలో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం
అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుకు రాయలసీమ సాగునీటి సాధన సమితి ఘన నివాళి
రాయలసీమ సమగ్ర అభివృద్ధికి ఆరు కీలక డిమాండ్లు

**నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 1 ( నంది పత్రిక )** రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల సంజీవనగర్ గేట్ సమీపంలోని అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు అమర త్యాగాన్ని స్మరించుకుంటూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దశరథరామిరెడ్డి మాట్లాడుతూ, శ్రీబాగ్ ఒడంబడిక స్ఫూర్తికి అనుగుణంగా రాయలసీమకు పాలన, అభివృద్ధి వికేంద్రీకరణ, సాగునీటి రంగాల్లో సమన్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**త్యాగం సీమది.. న్యాయం ఎప్పుడు?** రాయలసీమ ప్రజల భాగస్వామ్యం, శ్రీ పొట్టి శ్రీరాములు అమర త్యాగం ఫలితంగా 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని ఆయన గుర్తుచేశారు. అనంతరం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణతో శ్రీబాగ్ ఒడంబడిక ద్వారా రాయలసీమకు లభించిన రాజధాని హక్కుతో పాటు, కృష్ణాపెన్నార్ ప్రాజెక్టు వంటి ప్రాంతీయ ప్రయోజనాలు, హామీలు విస్మరణకు గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రతి ఎకరాకు నీరు హామీలకే పరిమితమా?** 2014 రాష్ట్ర విభజన అనంతరం తెలుగు గంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలిగొండ తదితర ప్రాజెక్టులను పూర్తి చేసి రాయలసీమకు సాగునీరు అందించాల్సి ఉన్నప్పటికీ, వాటి పూర్తికి తగిన ప్రాధాన్యం, నిధులు కల్పించకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. "ప్రతి ఎకరాకు నీరు" అనే హామీలు ప్రచారానికే పరిమితం కాకుండా, అవసరమైన నిధులు విడుదల చేసి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాయలసీమ తాగు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

**'సీడ్ హబ్' ప్రకటనలకు క్షేత్రస్థాయిలో విరుద్ధ పరిస్థితులు**

నంద్యాలను 'సీడ్ హబ్'గా అభివృద్ధి చేస్తామని చేస్తున్న ప్రకటనలకు అర్.ఏ.అర్.ఎస్ లో నెలకొన్న పరిస్థితులు విరుద్ధంగా ఉన్నాయని దశరథరామిరెడ్డి అన్నారు. అర్.ఏ.అర్.ఎస్ భూముల్లో వైద్య కళాశాల కోసం సుమారు 50 ఎకరాలు కేటాయించడంతో పాటు, తాత్కాలిక కలెక్టరేట్ కోసం పరిశోధనా భవనాలను వినియోగించడం వల్ల వ్యవసాయ పరిశోధనలకు, రైతు సేవలకు నష్టం కలిగే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. అర్.ఏ.అర్.ఎస్. భూములు, పరిశోధనా మౌలిక వసతులను పరిరక్షించి, తాత్కాలిక కలెక్టరేట్‌ను అక్కడి నుంచి తక్షణమే తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**12 ఏళ్లుగా 'హార్టికల్చర్ హబ్' ప్రకటనలే.. ఇప్పుడు 'గ్లోబల్ హబ్' ప్రచారమా?** రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని గతంలో చేసిన ప్రకటనలకు అనుగుణంగా కోల్డ్ చైన్, ప్రాసెసింగ్, మార్కెటింగ్, ధరల స్థిరీకరణ వంటి మౌలిక వసతులు ఆశించిన స్థాయిలో అభివృద్ధి కాలేదని దశరథరామిరెడ్డి అన్నారు. అరటి, మామిడి, చీని తదితర ఉద్యాన రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపకుండా ఇప్పుడు 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' అంటూ ప్రచారం చేయడం కాకుండా, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో అమలు చేయాలని కోరారు. "ప్రచారం కాదు.. కార్యాచరణ కావాలి. ప్రకటనలు కాదు.. రైతులకు ఫలితాలు కావాలి" అని ఆయన స్పష్టం చేశారు.

**రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆరు ప్రధాన డిమాండ్లు**

1.అక్టోబర్ 1ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించాలి.

శ్రీబాగ్ స్ఫూర్తికి అనుగుణంగా పాలన, అభివృద్ధి వికేంద్రీకరణ, సాగునీటి అభివృద్ధిలో సమ ప్రాధాన్యం ఇవ్వాలి. 2.రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి మూడేళ్లలో రూ.60,000 కోట్లు కేటాయించాలి.

పెండింగ్ ప్రాజెక్టులను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేసి ఆయకట్టుకు నీరు అందించాలి. 3.కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి.శ్రీబాగ్ ఒడంబడిక స్ఫూర్తికి అనుగుణంగా న్యాయ, పాలనా వికేంద్రీకరణ చేపట్టాలి. 4.చెరువులు, కుంటలు, కాలువలు, పెన్నా పునరుజ్జీవనానికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి.

వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, స్థానిక జల వనరుల పునరుద్ధరణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలి.

5.రాయలసీమ సమగ్ర అభివృద్ధిపై తక్షణమే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి.

సాగునీరు, పెండింగ్ ప్రాజెక్టులు, నిధులు, పాలనఅభివృద్ధి వికేంద్రీకరణ, సీడ్ హబ్, హార్టికల్చర్ హబ్, వ్యవసాయం, ఉద్యానవనం తదితర అంశాలపై చర్చించాలి.

6.రాయలసీమను 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్'గా అభివృద్ధి చేయాలి.హార్టికల్చర్ సెక్రటేరియట్, డైరెక్టరేట్, జాతీయ స్థాయి వ్యవసాయ/ఉద్యాన విశ్వవిద్యాలయం, పరిశోధనా సంస్థలు, కోల్డ్ చైన్, ప్రాసెసింగ్, లాజిస్టిక్స్, మార్కెటింగ్ మౌలిక వసతులను రాయలసీమలో ఏర్పాటు చేయాలి.

**చారిత్రక త్యాగానికి న్యాయం చేయాలి** చారిత్రక త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాకుండా, వాటి స్ఫూర్తికి అనుగుణంగా రాయలసీమకు న్యాయం చేయాలని దశరథరామిరెడ్డి కోరారు. పై డిమాండ్లను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేసి రాయలసీమ సమగ్ర అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రరెడ్డి, యర్రం శంకర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు నిమ్మకాయల సుధాకర్, క్రిస్టియన్ జేఏసీ నాయకులు జానయ్య, ప్రొఫెసర్ శివరామిరెడ్డి, మాజీ సర్పంచ్ ఈశ్వరరెడ్డి, చెరుకూరి వెంకటేశ్వరనాయుడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షణ్ముఖరావు, పట్నం రాముడు, జానోజాగో మహబూబ్ భాష, న్యాయవాది అసదుల్లా, రాఘవేంద్ర గౌడ్, రామకృష్ణారెడ్డి, కిషోర్, జాషువా, నాగేశ్వరరావు, ప్రకాష్‌రావు, రాజన్, మోహన్‌బాబు, థామస్, జీవన్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మత్తు కు పోతే--- నీ జీవితం చిత్తు.

ప్రిన్సిపాల్ మరియ దాసు బ్రహ్మానంద చారి.




**బేతంచెర్ల అక్టోబర్ 01( నందిపత్రిక ).** బేతంచర్ల మండలం గొరుమాను కొండ గ్రామ పరిధిలోగల ఏపీ మోడల్ జూనియర్ కాలేజీ యందు ప్రిన్సిపాల్ మరియదాసు అధ్యక్షతన శ్రీ జె కె ఆర్.సంక్షేమ సంఘం అధ్యక్షుడు జేఎస్ఎస్ బ్రహ్మోనందచారి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా కరపత్రాల ఆవిష్కరణ చేసి ప్రతిజ్ఞ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా సభను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మరియ దాసు మాట్లాడుతూ, యువత దేశ సంపదను,మత్తు పదార్థాల వల్ల కలుగు అనర్థాలనుతెలిపారు శ్రీ జెకెఆర్ జెకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె ఎస్ ఎస్ బ్రహ్మోనందచారి మాట్లాడుతూ గంజాయి, ధూమపానం, మద్యపానం,డ్రగ్స్, ఇతర పొగాకు వాడటం వల్ల కలుగు నష్టాలను వివరించారు ప్రతి సంవత్సరం వీటి వలన కోటి మంది చనిపోవడం చాలా బాధా కర విషయ మని, వీటి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ కరపత్రాలను ఆవిష్కరించారు. బ్రహ్మోనంద చారి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియదాసు లెక్చరర్లు రాజేశ్వరమ్మ,చిన్న రంగమ్మ, బేతంచర్ల భక్త సంఘం అధ్యక్షుడు భజన కృష్ణయ్య, నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మత్తు పదార్థాల వ్యతిరేకంగా కరపత్రాలు పంపిణీ చేశారు.

## రంగాపురంలో బిన్‌బ్యాగ్ అవగాహన కార్యక్రమం.




**బేతంచెర్ల అక్టోబర్ 01 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పంచా యతీలో,ఇంటింటా చెత్తను తడి,పొడిగా వేరుచేసి సక్రమంగా నిర్వహించడంపై, ప్రజలకు అవగాహన కల్పించేందు కు,బిన్‌బ్యాగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బేతంచెర్ల ఎంపీడీవో ఎం.ఫజుల్ రహిమాన్ ,డిప్యూటీ ఎంపీడీవో బి. మల్లికార్జున,టిడిపి మండల కన్వీనర్ & శ్రీ మద్దిలేటి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం పాలక మండలి చైర్మన్, ఉన్నం ఎల్ల నాగయ్య, పంచాయతీ అభివృద్ధి అధికారి (పీడీఓ ), సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు బిన్‌బ్యాగ్ విధానం, ఇంటి వద్దనే తడి మరియు పొడి చెత్తను వేరు చేయడం, గ్రామంలో పారిశుద్ధ్యాన్ని కాపాడు కోవడం యొక్క ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ప్రతి కుటుంబం బిన్‌బ్యాగ్ విధానాన్ని తప్పనిసరిగా పాటించి, చెత్తను సక్రమంగా పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచేందుకు ప్రజలు పారిశుద్ధ్య కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములు కావాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమం అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడంతో విజయవంతంగా నిర్వహించబడింది.

## శక్తి యాప్ పై సంత జూటూరులో అవగాహన సదస్సు



**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 1:**నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ ప్రసాదు వెంకటేశ్వర్లు,వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది కలిసి జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు ఏఎస్పీ సుస్మిత రంగనాథన్ ఉత్తర్వుల మేరకు శనివారం బండి ఆత్మకూరు మండలం సంత జూటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 120 మంది విద్యార్థిని విద్యార్థుల కు శక్తి యాప్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. శక్తి యాప్ గురించి శక్తి యాప్ నంబర్ 7993485111 ను తెలిపి ఎక్కడైనా నేరాలు,ఈవ్ టీజింగ్ ర్యాగింగ్ జరిగిన పరిస్థితులలో ఎమర్జెన్సీ నంబర్స్ 100 112 లకు ఫోన్ చేయాలని ఈ విషయంపై తక్షణమే పోలీసులు స్పందిస్తారని తెలిపారు. తల్లిదండ్రుల మొబైల్ కు ఫేక్ యాప్స్ , పెళ్లి పత్రికలు అనే యాప్ వచ్చిన ఓపెన్ చేయరాదని ఎవరైనాను బ్యాంకు వారం అని చెప్పి ఓటిపి నంబర్ అడిగిన చెప్పరాదని ఫేక్ యాప్ లో ఓపెన్ చేయడం వల్ల జరిగే ఆర్థిక నష్టాల గురించి వివరించారు.ఎవరైనా అట్లు మోసపోయినచో టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేసి తెలపాలని పేర్కొన్నారు. వన్ స్టాప్ సిబ్బంది మాట్లాడుతూ చిన్నపిల్లలకు బాల్య వివాహములు చేయరాదని, బాల్య వివాహములు చేయుట వలన కలిగే అనర్థాల గురించి వివరించారు. మహిళల పైన లైంగిక దాడులు వేధింపులు, గృహహింస లాంటి సంఘటనలు జరిగితే, టోల్ ఫ్రీ నెంబర్ 181 కు ఫోన్ చేసి తెలపాలని తెలియజేశారు. ప్రతి అమ్మాయి, మహిళ మొబైల్ నందు శక్తి యాప్ నందు తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. శక్తి యాప్ మహిళలకు అమ్మాయిలకు రక్షణ కవచమని పేర్కొన్నారు.ఆపదలో ఉన్న అమ్మాయిలు కానీ మహిళలు కానీ శక్తి యాప్ నంబర్ కు నార్మల్ కాల్ గాని వీడియో కాల్ గాని చేసినచో పోలీసులు వెంటనే స్పందించి న్యాయం చేస్తారని తెలిపారు. అమ్మాయిలు కానీ అబ్బాయిలు గానీ మైనర్ డ్రైవింగ్ చేయరాదని విద్యార్థినులకు సూచించారు.స్కూలు నందు ఉన్న టీచర్లకు శక్తి యాప్ డౌన్లోడ్ చేయించారు .అమ్మాయిలు ఇంటికి వెళ్లిన తర్వాత తమ తల్లిదండ్రుల సెల్ ఫోన్ నందు శక్తి యాప్ డౌన్లోడ్ చేయించాలని డౌన్లోడ్ చేసుకునే విధానము తెలుపుతూ విద్యార్థినులకు శక్తి టీం బృందం అవగాహన కల్పించారు.



## వచ్చే ఎన్నికల వరకు రేవంత్ రెడ్డి, మహేశ్ గౌడ్ కలిసి ఉంటారా?: జీవన్ రెడ్డి

తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ రాజకీయ భవిష్యత్తును ప్రశ్నిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. వచ్చే ఎన్నికల వరకు రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ జోడీ ఉంటుందా? అని సూటిగా ప్రశ్నించారు.

## అంతర్గత శక్తులను ఎలా పెంపొందించుకోవాలి" అనే అంశంపై అవగాహన సదస్సు




**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 01 . (నంది పత్రిక ):**శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్), నంద్యాలలోని బేసిక్ సైన్సెస్ విభాగం, ఇస్టే సహకారంతో విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసాన్ని లక్ష్యంగా చేసుకుని "అంతర్గత శక్తులను ఎలా పెంపొందించుకోవాలి" అనే అంశంపై ఒకరోజు వ్యక్తిత్వ వికాస కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించింది. కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు ఉత్సాహంగా హాజరై వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పలు అంశాలపై అవగాహన పొందారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆధునిక పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించడంతో పాటు ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మరియు సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కర్నూలుకు చెందిన రిటైర్డ్ హెడ్‌మాస్టర్ మరియు గజల్ గాయకులు మహమ్మద్ మియా ముఖ్య వనరుల వ్యక్తిగా హాజరయ్యారు. విద్యార్థులతో తన అనుభవాలను పంచుకుంటూ, జీవితంలో విజయాన్ని సాధించడానికి అంతర్గత బలం, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనా విధానం, క్రమశిక్షణ, లక్ష్యసాధన మరియు మానసిక దృఢత్వం ఎంతో ముఖ్యమని వివరించారు. శ్రీ మహమ్మద్ మియా మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలో ప్రత్యేకమైన ప్రతిభ, సామర్థ్యం మరియు సృజనాత్మకత దాగి ఉంటాయని, వాటిని గుర్తించి సరైన దిశలో అభివృద్ధి చేసుకోవడం ద్వారా జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు.విద్యార్థులు తమపై తాము నమ్మకం కలిగి ఉండాలని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. వైఫల్యాలను నిరుత్సాహానికి కారణంగా భావించకుండా, వాటి నుంచి పాఠాలు నేర్చుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.

## నంద్యాల జిల్లా యువజనోత్సవాల్లో ఎస్ఆర్ఈసీ విద్యార్థుల ప్రతిభ

జానపద నృత్యం, కవితా రచన పోటీల్లో తృతీయ స్థానం



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 01 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లాలో సెప్టెంబర్ 30, 2026న నిర్వహించిన జిల్లా యువజనోత్సవాలు2026 లో సంతీరాం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి కళాశాలకు గర్వకారణంగా నిలిచారు.యువజనోత్సవాల్లో నిర్వహించిన వివిధ సాంస్కృతిక పోటీలలో ఎస్ఆర్ఈసీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.జానపద నృత్యం పోటీలో విద్యార్థుల బృందం అద్భుతమైన ప్రదర్శనతో తృతీయ స్థానాన్ని సాధించింది. సంప్రదాయ జానపద కళలు, సంస్కృతి మరియు గ్రామీణ జీవనశైలిని ప్రతిబింబించేలా విద్యార్థులు అందించిన నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది.అదేవిధంగా కవితా రచన పోటీలో కూడా ఎస్ఆర్ఈసీ విద్యార్థి తన సృజనాత్మకత, భాషా నైపుణ్యం మరియు భావ వ్యక్తీకరణతో ప్రతిభ కనబరిచి తృతీయ స్థానాన్ని సాధించారు.ఈ సందర్భంగా ఆర్ట్స్ & కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ రమాదేవి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.విద్యార్థుల విజయంపై కళాశాల చైర్మన్ డా. ఎం. సంతీరాముడు, ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం, హెచ్ఓడీలు మరియు అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## వృద్ధుల సేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

ఆదరణ వృద్ధాశ్రమంలో ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం



**డోన్ : నంది పత్రిక అక్టోబర్ 1** అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రార్థన సమయం ఆధ్వర్యంలో ఆదరణ వృద్ధాశ్ర మంలోని సీనియర్ వృద్ధులకు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వృద్ధులతో కేక్ కట్ చేయించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో జాన ప్రభాకర్ మాట్లాడుతూ.. వృద్ధులు తమ జీవిత అనుభవాలతో సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తారని అన్నారు. "వృద్ధుల జీవితం మనకు పాఠం.. వారి ప్రతి మాట ఒక గుణపాఠం.. వారి అనుభవమే మనకు మార్గదర్శకం" అని పేర్కొన్నారు. పెద్దల మాట సద్ది మూట అనే నానుడిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు.తల్లిదండ్రులు, పెద్దలు తమ పిల్లలను చిన్ననాటి నుంచి ఎంతో ప్రేమతో పెంచి, ఉన్నత స్థితికి తీసుకువస్తారని అన్నారు. అయితే కొందరు వృద్ధాప్యంలోకి వచ్చిన తల్లిదండ్రులను పట్టించుకోకుండా, కనీసం పిడికెడు అన్నం పెట్టలేని పరిస్థితుల్లో ఇంటి నుంచి బయటకు పంపడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.వృద్ధులను భారంగా భావించకుండా కుటుంబ సభ్యులు వారిని గౌరవించాలని, వారి మాటలకు విలువ ఇవ్వాలని సూచించారు. వృద్ధులతో ప్రేమగా మాట్లాడటం, వారి అవసరాలను తెలుసుకుని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వృద్ధాశ్రమాల్లో ఉన్న పెద్దలను కూడా కుటుంబ సభ్యుల మాదిరిగా ఆదరిస్తూ, వారికి మానసిక ధైర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులు కార్యక్రమ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు, సిబ్బంది, పలువురు సేవా కార్యక్రమాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీధర్ వెంబు కీలక ప్రకటన.. విద్యార్థులకు ఫ్రీగా జోహో క్లౌడ్ సేవలు

ప్రముఖ టెక్ దిగ్గజ 'జోహో' విద్యార్థుల కోసం ఒక అద్భుతమైన అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చింది. తమ సొంత క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్లాట్‌ఫామ్ 'క్యాటలిస్ట్' సేవలను విద్యార్థులకు పూర్తి ఉచితంగా అందిస్తున్నట్లు కంపెనీ సహ వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు ప్రకటించారు. విద్యార్థులు తమ వినూత్న ప్రాజెక్టులను రూపొందించుకోవడానికి, వాటిని క్లౌడ్ వేదికపై హోస్ట్ చేయడానికి ఈ ప్లాట్‌ఫామ్ ఎంతగానో దోహదపడుతుంది.అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్), గూగుల్ క్లౌడ్, మైక్రోసాఫ్ట్ అజూర్ వంటి అంతర్జాతీయ క్లౌడ్ దిగ్గజాలపై ఆధారపడకుండా, జోహో తన సొంత అవసరాల నిమిత్తం పూర్తిస్థాయి క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను నిర్మించుకుంది. డేటాబేస్‌లు, కంప్యూటింగ్, స్టోరేజ్, మెసేజింగ్ సిస్టమ్స్ వంటి కీలక సేవలను సంస్థ స్వయంగా అభివృద్ధి చేసింది. ప్రస్తుతం 'క్యాటలిస్ట్' పేరిట ఈ సర్వర్‌లెస్ క్లౌడ్ సేవలను బాహ్య డెవలపర్లతో పాటు విద్యార్థులకు కూడా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పరిణామాలపై శ్రీధర్ వెంబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సాంకేతిక రంగం ఏఐ విషయంలో అత్యంత వేగంగా పురోగమిస్తోందని, ఇది "డ్రైవింగ్ సరిగా తెలియని ఒక హై-స్పీడ్ కారును నడపడం వంటిది" అని ఆయన అభివర్ణించారు.

# 1415 ఏళ్ల బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ గొప్ప వరం

## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్ ఎంతో కీలకం: డాక్టర్ జి. రాజేష్ కుమార్



**బద్వేల్, అక్టోబర్ 1 (నంది పత్రిక):** 14 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ ( హెచ్ పి వి ) వ్యాక్సిన్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఒక గొప్ప వరం లాంటిదని తోట్టిగారిపల్లె మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. రాజేష్ కుమార్ తెలిపారు. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల, శ్రీ సాయి విద్యానికేతన్‌లో విద్యార్థినులకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ 1415 సంవత్సరాల వయస్సు గల అర్హులైన బాలికలు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు తోడ్పడవచ్చని వివరించారు. తల్లిదండ్రులు కూడా ఈ వ్యాక్సిన్ ప్రాముఖ్యతను తెలుసుకుని అర్హులైన బాలికలకు వ్యాక్సిన్ వేయించాలని సూచించారు.అనంతరం అనంతరాజుపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో డాక్టర్ జి. రాజేష్ కుమార్ పాల్గొని వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రమణ, అసంక్రమణ వ్యాధులు, ఆరోగ్య పరిరక్షణ చర్యలు, విలేజ్ హెల్త్ క్లినిక్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై. శ్రీనివాసులు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య, హెల్త్ సూపర్‌వైజర్ సులోచి, హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రభావతి, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జానపద గీతాల ఆలాపనలో మొదటి స్థానంలో రుద్రవరం కస్తూరిబా విద్యార్థులు.

**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 01 (నంది పత్రిక):** జానపద గీతాల ఆలాపనలో రుద్రవరం కస్తూరిబా గురుకుల పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. గురువారం కస్తూరిబా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీదేవి మాట్లాడుతూ నంద్యాలలోని ఏ వి ఆర్ అండ్ ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సెప్టెంబర్ 30వ తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన జానపద గీతాల ఆలాపనపోటీలలో రుద్రవరం కేజీబీవీ విద్యార్థిని సి,లక్ష్మీ ప్రసన్న గ్రూప్ జానపద గీతాలు ఆలపించి మొదటి స్థానంలో నిలిచారన్నారు. మొదటి స్థానంలో నిలిచిన వీరందరిని ప్రిన్సిపల్ లక్ష్మీదేవి అభినందించారు.




# రక్తదానం రక్తహీనత పై అవగాహన సదస్సు



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 01 . (నంది పత్రిక ):**అక్టోబర్ 1 జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నంద్యాల సంజీవ్ నగర్ లోని కేర్ బ్యూటీ పార్లర్ మరియు ట్రైనింగ్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా ట్రెజరర్ డాక్టర్ అరుణకుమారి మాట్లాడుతూ మహిళలు రక్తహీనత కు గురి కాకుండా, ఆరోగ్యాన్ని సంరక్షించుకొని రక్త గ్రహీతలుగా కాకుండా రక్తదాతలుగా ఎదగాలని మహిళలకు పిలుపు ఇచ్చారు. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా సూచన మేరకు, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల పర్యవేక్షణలో రెడ్ క్రాస్, కేర్ బ్యూటీ అస్తెటిక్స్ మరియు ట్రైనింగ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో మొదటి విడతగా దాదాపు 50 మంది మహిళలకు ఉచిత బ్యూటీ పార్లర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిన విషయం తెలిసిందే, జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా రెడ్క్రాస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న 50 మంది మహిళలకు హిమోగ్లోబిన్ శాతం, బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించడం కాకుండా రక్తదానము/రక్తహీనత అనే అంశాలపై రెడ్ క్రాస్ ట్రెజరర్ ప్రముఖ స్త్రీ వ్యాధి నిపుణురాలు డాక్టర్ అరుణ కుమారిచే అవగాహన కల్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో కేర్ బ్యూటీ అస్తెటిక్స్ ట్రైనింగ్ సెంటర్ నిర్వాహకులు వసంత, లక్ష్మీ ప్రసన్న మరియు రెడ్ క్రాస్ సీనియర్ నాయకులు సోహేల్, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, సరిత, శిక్షణకు హాజరైన మహిళలు తదితరులు పాల్గొన్నారు.డాక్టర్ అరుణ కుమారి మాట్లాడుతూ ఈరోజు నుండి పది రోజులు పాటు నంద్యాల జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు రక్తదానంపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు.



# అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి.





## జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి

**ప్రొద్దుటూరు, బ్యూరో చీఫ్ అక్టోబర్ 1: నంది పత్రిక** జలజీవన్ మిషన్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 5వ తేదీన ప్రొద్దుటూరుకు రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, అధికారులను ఆదేశించారు. గురువారం ప్రొద్దుటూరులోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శాసన సభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా తదితరులతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి సభా ప్రాంగణం, వేదిక, బారికేడింగ్, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, భద్రత తదితర ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల రాకపోకలు, పార్కింగ్ ప్రాంతాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. శాసన సభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలిసారిగా ప్రొద్దుటూరు కు వస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం అయ్యేలా అధికారులు పనిచేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా ఏ శాఖకు కేటాయించిన విధులు ఆ శాఖ అధికారులు ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపి షేక్స్ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వి ఎస్ ముక్తియార్, ప్రొద్దుటూరు ఏఎస్పి కృష్ణ, జమ్మలమడుగు, కడప, బద్వేల్, పులివెందుల ఆర్డీఓ లు శిరీష, చంద్రశేఖర్, శ్రీ చిన్నయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్ ఇర్విన్, డిఆర్డిఎ పిడి రాజ్యలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, ఎస్ పిడిసిఎల్, ఎస్ఈ లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి, శాసన సభ్యులు ఎన్ వరదరాజుల రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత విశ్వనాథ్, జాయింట్ కలెక్టర్ డా నిధి మీనా, జిల్లా అధికారులతో కలిసి బహిరంగ సభ ప్రదేశం, హెలిప్యాడ్ ప్రదేశాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు





# సీఎం సభలకు ఆర్టీసీ బస్సుల తరలింపు తగదు

## ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి రంగ నాయుడు నంద్యాల




**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 01 . (నంది పత్రిక ):**ముఖ్యమంత్రి సభలకు, ఇతర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు సాధారణ ప్రయాణికులు ఉపయోగించే ఆర్టీసీ బస్సులను రద్దు చేసి తరలించడాన్ని వెంటనే నిలిపివేయాలని, పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా నంద్యాల జిల్లాకు నూతన బస్సులను కేటాయించి బస్సుల సంఖ్యను పెంచాలని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు.గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించడంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందన్నారు. గతంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రయాణికులు ఆటోలు, ప్రైవేటు వాహనాలపై కూడా ఆధారపడేవారని, అయితే ఉచిత బస్సు విధానం రాకతో ఆటో డ్రైవర్లు, ప్రైవేట్ వాహనదారులకు గిట్టుబాటు కాక వారు ఇతర ఉపాధి మార్గాలను చూసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. దీంతో ప్రస్తుతం సాధారణ ప్రయాణికులు, మహిళలు, వృద్ధులు, గ్రామీణ ప్రజలంతా సంపూర్ణంగా ఆర్టీసీ సేవలపైనే ఆధారపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. అయితే నంద్యాల జిల్లాలోని పలు డిపోల్లో అనేక బస్సులు ఫిట్‌నెస్ లేక, ఉన్న బస్సుల సంఖ్యను కూడా అధికారులు రోజురోజుకూ కుదిస్తుండటంతో ప్రయాణికులకు తీవ్ర రవాణా కష్టాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చే విద్యార్థులు, ఉద్యోగులు, ఆసుపత్రులకు వచ్చే రోగులు సమయానికి బస్సులు రాక గంటల తరబడి బస్టాండ్లలో నిరీక్షించాల్సి వస్తోందన్నారు. విద్యార్థులు సమయానికి పాఠశాలలు, కళాశాలలకు చేరుకోలేక తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో సీఎం, మంత్రుల సభలకు లేదా అధికారిక కార్యక్రమాలకు వందలాది ఆర్టీసీ బస్సులను రూట్ల నుంచి రద్దు చేసి తరలించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. సామాన్య ప్రజలను నడిరోడ్డుపై నిలబెట్టి ప్రభుత్వ సభలకు బస్సులను మళ్లించడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సీఎం సభలకు ఆర్టీసీ బస్సులను తరలించే విధానానికి స్వస్తి పలకాలని, నంద్యాల జిల్లాలోని డిపోలకు పాత బస్సుల స్థానంలో నూతన బస్సులను కేటాయించి, పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులను పెంచి రవాణా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# నల్లమల అడవుల్లో ప్లాస్టిక్ నిషేధం.

**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 01 (నంది పత్రిక):**రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలోని అహోబిలం నల్లమల అడవుల్లో ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించినట్లు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నంద్యాలటైగర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి చైతన్య కుమార్ వారి ఆదేశాల మేరకుసబ్ డీఎఫ్ఓ ఎస్సి శ్రీనివాసుల రెడ్డి సూచనల మేరకు నవనరసింహ దేవాలయాలు నాగార్జున సాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ పరిధిలో ఉన్నందున 01.10.2026 నుంచి అహోబిలం అటవీ ప్రాంతంలో వెలసిన దేవాలయ పరిసర ప్రాంతాలలో సంపూర్ణముగా ప్లాస్టిక్ ను నిషేధించడమైనది కావున యాత్రికులు, భక్తులు మరియు గ్రామ ప్రజలు ప్లాస్టిక్ వాటర్ బాటిల్లు ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాస్లులు, ప్లేట్స్,ఇతర సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను అటవీ ప్రాంతంలోకి తీసుకురాకుండా ఉండాలని,వాటి స్థానంలో ప్రత్యామ్నాయంగా విస్తరాకులు,అరిటాకులు, స్టీల్ ప్లేట్లు , స్టీలు గ్లాసులు , నీళ్ళ క్యాన్లు మొదలగునవి వెంట తెచ్చుకోవాలని మరియు అటవీ ప్రాంతంలో మద్యపానం సేవించడం మద్యపానం రవాణా చేయడం నేరము కావున మద్యం సీసాలను పూర్తిగా నిషేధించడమైనది . అటవీ ప్రాంతంలో మద్యం సేవించిన వారిపై అటవీ,వన్యప్రాణి సంరక్షణ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు మరియు జరిమానా విధించబడును . కావున అహోబిలం అటవీ ప్రాంతాన్ని ప్లాస్టిక్ రహిత , మద్యపాన రహిత ప్రదేశాలుగా తీర్చిదిద్దడంలో గ్రామ ప్రజలు ,భక్తులు, యాత్రికులు సహకరించిపర్యావరణ పరిరక్షణలో, వన్యప్రాణి సంరక్షణలో తమ వంతు బాధ్యత వహించాలని కోరడమైనది. అహోబిలం సెక్షన్ డిఆర్ఓశ్రీనివాసుల రెడ్డి వారి ఆధ్వర్యంలో ఎగువ అహోబిలం వెళ్ళు రస్తా నందు అహోబిలం మఠం వారీ సహకారం తో ఎగువ అహోబిలం,పావన నరసింహ స్వామి దేవాలయం వెళ్ళు వాహనాలు, భక్తులను తనికి చేసి సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను తీసివేయడం జరిగినది మరియు ఇందుకు భక్తులు, యాత్రికులు,ప్రజలు సహకరించి పర్యావరణ పరిరక్షణకు, వన్యప్రాణి సంరక్షణకు , దేవాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం లో అటవీ శాఖ వారికి సహకరించవలెను అని కోరడమైనది

**ప్రణాళిక ప్రకారం అంచలంచెలుగా సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం వైపు అడుగులు.** ఇదివరకు స్వచ్ఛ సేవ, స్వచ్ఛ ఆంధ్ర, క్లీన్ ప్లాస్టిక్ వంటి కార్యక్రమాల ద్వారా దేవాలయ పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ ని సేకరించి భక్తులకు మరియు యాత్రికులకు ప్లాస్టిక్ నిషేధం గురించి అవగాహన కల్పించడం జరిగింది.అహోబిలం అటవీ ప్రాంతంలో మార్గము మధ్యమంలో రోడ్డుకు ఇరువైపులా ప్లాస్టిక్ వస్తువులు వేయుటకు చెత్త బుట్టలను ఉంచి యాత్రికులు పారవేసిన ప్లాస్టిక్ వస్తువులను స్వచ్ఛ సేవకులు ద్వారా సేకరించడం జరిగినది.ఎగువ అహోబిలం మరియు పావననరసింహ స్వామి ఆలయ పరిసరప్రాంతంలో ఉన్నటువంటి హోటల్లో మరియు షాపుల యజమానులకు అటవీ శాఖ వారు నోటీసులు ఇచ్చి ప్లాస్టిక్ వస్తువులు అమ్మడం నిషేధించబడినది అని తెలిపి హోటల్ మరియు షాప్ యజమానులు సహకరించ వలసినదిగా కోరడమైనది అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ , మద్యం సీసాలు వినియోగము వలన, వన్యప్రాణులకు ముప్పు వాటిల్లుతుందని మరియు వణ్యప్రాణుల ఆవాసాలు కలుషితము అవుతున్నందువలన ప్లాస్టిక్ ను మరియు మద్యాన్ని పూర్తిగా నిషేధించడమైనదని నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రేంజ్ ఆఫీసర్ ముత్తుజావలి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ,రుద్రవరం వారు పేర్కొనడమైనది.



# ఆళ్లగడ్డలో రేపు మాంస విక్రయాలు బంద్.. కమిషనర్



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 1 నంది పత్రిక**ఆళ్లగడ్డ పట్టణంలో రేపు శుక్రవారం నాడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మున్సిపాలిటీ పరిధిలో మాంస విక్రయాలు బంద్ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ గురువారం తెలిపారు. శాంతి అహింసలను గౌరవిస్తూ స్టాండింగ్ కమిటీ తీర్మానం మేరకు మాంస దుకాణాలకు శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి ఆధ్వర్యంలో నోటీసులు జారీ చేశారు. ఉత్తర్వులు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజలు కూడా ఇందుకు అధికారులకు సహకరించాలని అధికారులు కోరారు.

# చిలకలడోన గ్రామంలో అంగన్వాడీల మహోత్సవం

**అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిగెల మురళీకృష్ణ**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామంలో అంగన్వాడీల మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ అంగన్వాడీల జిల్లా కన్వీనర్, కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిగెల మురళీకృష్ణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చిలకలడోన గ్రామంలోని అంగన్వాడీ ళికేంద్రం నం.1ఠి ళికేంద్రం ఐడి నం.13161138 అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలోని పరిస్థితులను పరిశీలించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పోషకాహారం, దాని నాణ్యత, పంపిణీ విధానం గురించి అంగన్వాడీ సిబ్బంది, లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రం ద్వారా అందుతున్న పోషకాహారం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు, కేంద్రంలో ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పరిగెల మురళీకృష్ణ మాట్లాడుతూ.. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారం, సంక్షేమ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించడమే అంగన్వాడీల మహోత్సవం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.అనంతరం పరిగెల మురళీకృష్ణ అంగన్వాడీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న టీచర్ ని శాలువాతో సత్కరించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ ఓబీసీ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ బంగారయ్య,బీజేపీ పార్టీ మంత్రాలయం మండల అధ్యక్షులు శ్రీకృష్ణ,విష్ణ మరియు స్థానిక బీజేపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక వర్గాల తుది జాబితా ప్రచురణ

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల తుది జాబితా ప్రచురణ**

**తుది జాబితాను సీడీఎంఏ కార్యాలయానికి పంపింపు**

**ఎలక్షన్ అడిషనల్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్లను గుర్తించే ప్రక్రియలో భాగంగా రూపొందించిన తుది జాబితాను ఎలక్షన్ అడిషనల్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు గురువారం ప్రచురించారు. అనంతరం తుది జాబితా ప్రతులను సీడీఎంఏ కార్యాలయానికి పంపించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్లను గుర్తించే ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేసి తుది జాబితాను ప్రచురించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, డిసిపి శబ్నం శాస్త్రీ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ ట్యాంకులను సందర్శించిన గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు



**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 1:** బండి ఆత్మకూరు లోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద మైక్రో ఫిల్టర్ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోనున్నారు. గ్రామీణ నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, సిద్ధారెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీ నరసింహ తదితరులు బండి ఆత్మకూరు మండలంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను పరిశీలించారు. ముందుగా బి కోడూరు గ్రామంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును సందర్శించారు. ఈ ట్యాంక్ నుండి గతంలో ఏడు గ్రామాలకు నీరు సరఫరా ఉండగా, ప్రస్తుతం నాలుగు గ్రామాలకు మాత్రమే నీరు సరఫరా అవుతూ ఉంది. ట్యాంకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ ఈ శ్రీనివాసులు వాటర్ వర్కర్లకు సూచించారు. నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించినట్లుగా తెలుస్తోంది. గురువారం సాయంత్రం గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు బండి ఆత్మకూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును సందర్శించారు. దాదాపు 30 సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఈ ట్యాంకు ద్వారా నాలుగు గ్రామాలకు నీరు సరఫరా అవుతుంది. పేరుకు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏ కానీ, ప్రజలు ఈ నీటిని ఇంటి అవసరాలకు మాత్రమే వినియోగించుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన ఫిల్టర్ బెడ్ లను కూడా వారు పరిశీలించారు. భవిష్యత్తులో ఈ ట్యాంకు ద్వారా పరిశుద్ధమైన నీరు ప్రజలకు అందించేందుకుగాను మైక్రో ఫిల్టర్లను ఏర్పాటు చేయనున్నారు. మైక్రో ఫిల్టర్ ఏర్పాటుకు దాదాపు 10 లక్షల రూపాయలు అవుతుందని తెలుస్తోంది. దీనికి సంబంధించి మంజూరుకుగాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులు నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. వచ్చే ఏడాది జనవరి నాటికి బండి ఆత్మకూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో మైక్రో ఫిల్టర్ లను ఏర్పాటు చేసే అవకాశం ఉంది.



## పేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

**పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న**

**టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ**

**ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు అండగా నిలుస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఆస్పరి మండలంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం, సామాజిక భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ బిల్లేకల్ వెంకటేష్, ఆస్పరి సొసైటీ చైర్మన్ కృష్ణ, ఎంపీటీసీ నర్సప్ప, మండల కన్వీనర్ గోవిందు, చిరుమన్‌దొడ్డి మాజీ సర్పంచ్ సోమలింగ, మాజీ ఎంపీటీసీ తిమ్మన్న, ఆస్పరి ఓబులేశ్, బోయ వీరేష్, ములుగుందం నర్సారెడ్డి, పుటకల్మారి నాగేంద్ర, తురవగల్లు హనుమేష్, టీడీపీ కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వేదంటు లెర్నింగ్ సెంటర్ గుర్తింపు రద్దు చేయాలి

**విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కారకులైన వేదంటు లెర్నింగ్ సెంటర్ యాజమాన్యం పై కేసులు నమోదుచేయాలి**

**విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వేదంటు లెర్నింగ్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలోని అశ్విని హాస్పిటల్ ఎదురుగా ఉన్న వేదంటు లెర్నింగ్ సెంటర్ లో విద్యార్థులకు హాస్టల్లో 15 విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడాన్ని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రంగస్వామి తీవ్రంగా ఖండించారు. గురువారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్ ) అఖిల భారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్ ) ఆధ్వర్యంలో వేదాంతు లెర్నింగ్ కాలేజ్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రంగస్వామి ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ వేదంటు లెర్నింగ్ సెంటర్ లో గత నెలలో రోజు నుంచి విద్యార్థులు అన్నం బాగోలేక తీవ్ర ఇబ్బందులు పడతా ఉన్నారని వారన్నారు. విద్యార్థుల ఆరోగ్య విషయం లో కళాశాల యాజమాన్యం వారు ఏ మాత్రం కూడా పట్టించుకోవడం లేదన్నారు. నిన్న, ఈరోజు ఉదయం 15 విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడంతో తల్లిదండ్రులకి మాయమాటలు చెప్పి జ్వరంతో దగ్గుతో బాధపడుతున్నారని కొందరి విద్యార్థులను ఇంటికి పంపించడం. మరి కొంతమంది విద్యార్థులు అశ్విని హాస్పిటల్ లో చేర్పించారు. ఏమాత్రం పర్మిషన్ లేకుండా వేదంటు లెర్నింగ్ సెంటర్ యాజమాన్యం వారు తల్లిదండ్రులకు లెర్నింగ్ సెంటర్ తో పాటు హాస్టల్ వసతి కూడా ఉందని, మాయ మాటలు చెప్పి తీరా చేరిన తర్వాత హాస్టల్ గాని వార్డెన్ గాని కుక్, కమిటీ, వాచ్మెన్ ఎవరిని పెట్టకుండా విద్యార్థుకు బయట నుంచి హోటల్ క్యాంటీన్ నుంచి ఫుడ్ తీపిస్తూ, పబ్బం గడుపుతున్నారు. 2 లక్షల వరకు ఫీజులు కట్టించుకోని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాలేజీ యాజమాన్యంపై జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆర్ ఐ ఓ, జిల్లా కలెక్టర్ వెంటనే తక్షణమే పర్యవేక్షణ చేపట్టి కాలేజీ ని గుర్తింపు రద్దుచేసి విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవడానికి కారకులైన వారిపై చర్యలు తీసుకొని అక్రమ కేసులు బనాయించాలని ఏ ఐ ఎస్ ఎఫ్ గా వారి డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వేదంతు కళాశాల గుర్తిపు రద్దుకై ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ ధర్నాలో పాల్గొన్న వారు ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు ఎస్. అభిషేక్, జిల్లా సమితి సభ్యులు వీరంజినేయులు, మునిస్వామి ఏఐవైఎఫ్ నగర నాయకులు శివ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగాల పేరుతో మోసపోవద్దు

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు నమ్మవద్దు**

**ఉద్యోగాల పేరుతో డబ్బులు అడిగితే అప్రమత్తంగా ఉండాలి**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో సూపరింటెండెంట్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ తదితర పోస్టుల్లో ఉద్యోగ నియామకాలు జరుగుతున్నాయని, డబ్బులు చెల్లిస్తే ఉద్యోగాలు ఇప్పిస్తామని సామాజిక మాధ్యమాల్లో, ఇతర మార్గాల్లో ప్రచారం చేస్తున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు గురువారం ఒక ప్రకటనలో సూచించారు. మున్సిపల్ శాఖలో ప్రస్తుతం ఎటువంటి ఉద్యోగ నియామకాలు జరగడం లేదని స్పష్టం చేశారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఎవరైనా డబ్బులు అడిగితే వారికి డబ్బులు ఇవ్వవద్దని సూచించారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించినవిగా చూపించే నకిలీ ప్రొసీడింగ్స్, నియామక పత్రాలు లేదా ఇతర పత్రాలను నమ్మవద్దని తెలిపారు. అటువంటి పత్రాలు పూర్తిగా నకిలీవని, ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ కోరారు.

## అహోబిలంలో అటవీశాఖ అధికారులు విస్తృత తనిఖీలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 1 నంది పత్రిక**ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉండడంతో అటవీ శాఖ అధికారులు గురువారం యాత్రికుల వాహనాలను తనిఖీ చేశారు. డిప్యూట్ డైరెక్టర్ ప్రాజెక్ట్ అధికారి శ్రీ చైతన్య కుమార్ రెడ్డి మరియు అహోబిలం దేవస్థానం ఏవో రంగరాజు ఆదేశాల మేరకు అహోబిలం సెక్షన్ డిప్యూటీఆర్ఓ ఎన్ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఎగువ, దిగువ అహోబిలం, నల్లమల అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ తీసుకొని వెళ్ళరాదని యత్రికులకు సూచించారు. అడవిలోని జంతువులు ప్లాస్టిక్ బారిన పడకుండా పర్యావరణాన్ని రక్షించేందుకు దేవస్థానం అధికారుల సూచనలతో అటవీ శాఖ అధికారులు తనఖిలు విస్తృతం చేశారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వస్తువుల నివారణలో యాత్రికులు, భక్తులు కూడా తమ వంతుగా సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## పెన్షన్ పేదలకు ఆర్థిక భరోసా

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**అర్హులైన అందరికి పెన్షన్ ప్రభుత్వం అందిస్తున్నది: కమిషనర్ జయకృష్ణ**



**తిరుపతి అక్టోబర్ 1 నంది పత్రిక** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ జయకృష్ణ తో కలిసి లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్లి అందించారు. గురువారం ఉదయం యశోధనగర్ లో లబ్దిదారులకు పెన్షన్ మొత్తాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,ఎన్డీఏ కూటమి ప్రజాప్రతినిధులు కలసి అందించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పెన్షన్ ను మొదటి తారీఖున అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ లు సంక్షేమం అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లుతున్నారని ఆయన తెలిపారు. నగరంలో 18వేల మందికి ప్రతి నెల 8 కోట్ల పెన్షన్ అందిస్తున్నామని ఆయన చెప్పారు. లబ్ధిదారులకు తొలిరోజే పూర్తిస్థాయిలో పెన్షన్ అందిస్తున్నామని కమిషనర్ జయకృష్ణ చెప్పారు. ఎన్డీఆర్ భరోసా పెన్షన్ ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల మేరకు లబ్ధిదారులకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, ఎస్ వి బి సి చైర్మన్ శ్రీధర్ వర్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జేబీ శ్రీనివాసులు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్ర కోటి సదాశివం, మాజీ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, తాతయ్యగుంట గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, ఏపీయూ ఎఫ్ ఐడిసి డైరెక్టర్ చందన స్రవంతి, మరియు అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## స్వచ్ఛ తిరుపతే లక్ష్యంగా ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి :

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతిని ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చాలి :**

**కమిషనర్ జయకృష్ణ**



**తిరుపతి బ్యూరో చీఫ్ అక్టోబర్ 1 నంది పత్రిక** తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా 2026 కార్యక్రమంలో భాగంగా బుధవారం వినాయక సాగర్ వద్ద భారీ శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. "ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్" నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎమ్మెల్యే,కమిషనర్ మరియు స్థానిక నాయకులు, నగరపాలక సిబ్బంది తో కలిసి వినాయక సాగర్ పరిసరాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తా చెదారాన్ని తొలగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోడీ పిలుపు మేరకు, సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరుగుతోంది. తిరుపతిని స్వచ్ఛ తిరుపతిగా, సుందర తిరుపతిగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ఇది కేవలం మున్సిపల్ సిబ్బంది బాధ్యత కాదు, ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి అని అన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17వరకు నగరంలోని 50 డివిజన్లలో శ్రమదాన కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రజలందరూ తడి-పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలి, రోడ్లపై చెత్త వేయకూడదు. తిరుపతిని ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చడమే లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, ఎస్ వి బి సి చైర్మన్ శ్రీధర్ వర్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిడిపి నియోజకవర్గ ఇంచార్జి జేబీ శ్రీనివాసులు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్ర కోటి సదాశివం, మాజీ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, తాతయ్యగుంట గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్ , ఏపీ యూ ఎఫ్ ఐ డి సి డైరెక్టర్లో చందన స్రవంతి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# సాక్షి కథనంపై ఏపీ సీడ్స్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి వివరణ




**డోన్ : నంది పత్రిక అక్టోబర్ 1:** రాష్ట్రంలో రైతులకు అవసరమైన విత్తనాలను రాయితీపై అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయంలో 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన 'సర్కారు శాపం.. విత్తన గండం' కథనంపై ఆయన వివరణ ఇచ్చారు. 2026-27 వ్యవసాయ సంవత్సరానికి 6.73 లక్షల క్వింటాళ్ల విత్తనాలను సుమారు రూ.240 కోట్ల బడ్జెట్‌తో రైతులకు రాయితీపై ఏపీ సీడ్స్ ద్వారా సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఖరీఫ్ అత్యవసర పరిస్థితుల్లో వివిధ రకాల విత్తనాలను రాయితీపై అందించేందుకు ప్రణాళిక రూపొందించామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 41,125 క్వింటాళ్ల విత్తనాలను రైతు సేవా కేంద్రాలకు అందుబాటులో ఉంచగా, 89,070 మంది రైతులకు 19,340 క్వింటాళ్ల విత్తనాలను పంపిణీ చేసినట్లు వివరించారు. పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. రబీ సీజన్‌లో శనగ విత్తనాల లక్ష్యాన్ని గతంలో ఉన్న 1.50 లక్షల క్వింటాళ్ల నుంచి 2.50 లక్షల క్వింటాళ్లకు పెంచినట్లు చైర్మన్ తెలిపారు. గత ఏడాది 25 శాతం ఉన్న రాయితీని ఈసారి 35 శాతానికి పెంచి రైతులకు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. శనగ విత్తనాల సేకరణకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, జిల్లాల్లోని రైతు సేవా కేంద్రాలకు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. అదేవిధంగా 14,661 క్వింటాళ్ల వరి విత్తనాలు, 19,373 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను రాయితీపై పంపిణీ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. వరి, వేరుశనగతో పాటు అపరాలు, చిరుధాన్యాల విత్తనాలను అక్టోబర్ 15 నుంచి రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రైతులకు సరఫరా చేసే ప్రతి విత్తనాన్ని సంబంధిత ప్రయోగశాలలో నాణ్యతా ప్రమాణాల మేరకు పరీక్షించిన అనంతరం మాత్రమే రైతు సేవా కేంద్రాలకు పంపుతున్నామని సుబ్బారెడ్డి తెలిపారు. విత్తనాల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. 2019-20 నుంచి 2023-24 వరకు గత ప్రభుత్వం రాయితీపై విత్తనాలు సరఫరా చేసిన సంస్థలకు రూ.476.94 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని ఆయన తెలిపారు. 2025-26 సంవత్సరానికి సంబంధించిన విత్తన సరఫరా మొత్తాన్ని పూర్తిగా చెల్లించామని, గత ప్రభుత్వ కాలానికి సంబంధించిన బకాయిలను కూడా చెల్లించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో విత్తనాల సబ్సిడీ మొత్తాన్ని సకాలంలో అందించకుండా సుమారు రూ.900 కోట్ల రుణం తీసుకోవడంతో కార్పొరేషన్‌పై వడ్డీ భారం పడిందని సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతులకు విత్తనాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా , జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన, వైద్య సదుపాయాల మెరుగుదల తదితర అంశాలపై సమీక్షించారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన చర్యలను సమన్వయంతో చేపట్టాలని అధికారులు సూచించారు. సమావేశంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత తో పాటు వైద్య అధికారులు, సంబంధిత శాఖల అధికారులు హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యులు డాక్టర్ ప్రవీణ్, పి.టి సాయి ప్రదీప్, బైసాని పద్మజ, రామాంజనేయులు, రంగనాథ రెడ్డి గారితో పాటు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీలో మున్సిపల్ కమిషనర్ బేబీ, సింగిల్ విండో చైర్మన్ ఎ. షహబుద్దిన్.





**నంది పత్రిక ఆత్మకూరు..** శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో ఆత్మకూర్ మున్సిపాలిటీలో కొత్తగా మంజూరైన స్పౌస్ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బేబీ తో కలిసి పాల్గొన్న సింగిల్ విండో చైర్మన్ ఎ. షహబుద్దిన్. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల వలన పేదలకు ప్రభుత్వం భరోసా ఇస్తుంది అన్నారు. అదేవిధంగా సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ ఆనాడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ ఎన్టీఆర్ "సామాజిక పింఛన్ పథకము"ను ప్రవేశపెడితే ఈనాడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దానిని అంచలు అంచెలుగా పెంచుకుంటూ వృద్ధులకు, వితంతువులకు మరియు దివ్యాంగులకు ఒక పెద్ద కొడుకుగా, కుటుంబ యజమానిగా తన కర్తవ్యాన్ని నిర్వహిస్తూ, కూటమి ప్రభుత్వం రెండు కళ్ళసిద్ధాంతం"అభివృద్ధి-సంక్షేమం"ను అవలంబిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిపిల్ మున్నా, యూనిట్ ఇంచార్జ్ అన్సర్ అలీ, నాయకులు చేపల మా భాష, సచివాలయ సిబ్బంది రవి ప్రకాష్, రఫీక్, రాఘవ, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు చెక్.. డీలర్ షాపుల్లో వీఆర్వో ఓబన్న తనిఖీలు



**పోరుమామిళ్ల, అక్టోబర్ 01 ( నంది పత్రిక):** పేదలకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న రేషన్ బియ్యం సక్రమంగా, పూర్తి పరిమాణంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో పోరుమామిళ్ల మండలం గిరి నగర్‌లోని 15వ నంబర్ రేషన్ షాపును వీఆర్వో కలసపాటి ఓబన్న తనిఖీ చేశారు. రంగసముద్రం పంచాయతీ పరిధిలోని డీలర్ షాపుల్లో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ విధానాన్ని పరిశీలించిన వీఆర్వో ఓబన్న, ప్రభుత్వం మంజూరు చేసిన బియ్యాన్ని ఎలాంటి లోపాలు లేకుండా లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో అందించాలని డీలర్లకు సూచించారు. లబ్ధిదారులకు బియ్యం కొలిచే సమయంలో డబ్బాలు, ఇతర కొలతలతో తక్కువ పరిమాణంలో ఇవ్వకుండా, ప్రతి లబ్ధిదారుడికి సరైన తూకం వేసి బియ్యం అందించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న రేషన్ బియ్యం వారికి పూర్తిస్థాయిలో చేరేలా డీలర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రేషన్ పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా పంపిణీ చేయాలని, లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని వీఆర్వో ఓబన్న డీలర్లకు సూచించారు. రేషన్ షాపుల నిర్వహణ, బియ్యం నిల్వలు, పంపిణీ తీరును అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.

## జీ.జీ.హెచ్ లో రూ.29.30 లక్షల విలువైన హై రిజల్యూషన్ ఎసోఫగీల్ మానోమెట్రీ పరికరం ప్రారంభం

### పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా





**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీ.జీ.హెచ్) గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగంలో రూ.29 లక్షల 30 వేల విలువైన హై రిజల్యూషన్ ఎసోఫగీల్ మానోమెట్రీ పరికరాన్ని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా ప్రారంభించారు. ఈ అధునాతన పరికరం అందుబాటులోకి రావడంతో ఆహారనాళం, మింగడంలో ఇబ్బందులు వంటి సమస్యలను మరింత ఖచ్చితంగా గుర్తించి, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడింది. జీజీహెచ్‌లో ఆధునిక వైద్య సదుపాయాలను మరింత బలోపేతం చేయడంలో ఇది కీలక ముందడుగుగా అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు, గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగం హెచ్ఓడీ డాక్టర్ మోహన్ రెడ్డి, డాక్టర్ శంకర్ శర్మ, జీజీహెచ్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్, సాయి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి రావడం ద్వారా కర్నూలుతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయని ఆసుపత్రి అధికారులు తెలిపారు.

# మచిలీపట్నం నుండి కర్నూల్ సిటీ ఎక్స్ప్రెస్ రైలు సమయాన్ని మార్చండి

## కర్నూల్ రైల్వే స్టేషన్ మేనేజర్ కు మెమొరండం ఇచ్చిన సిపిఐ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** మచిలీపట్నం నుంచి కర్నూల్ సిటీ ఎక్స్ప్రెస్ రైల్ సమయాన్ని మార్పు చేసి పూర్వ రాజధాని కర్నూల్ నగరం నుండి ప్రతిరోజు నడపాలని,కాచిగూడ టు గుంటూరు ప్యాసింజర్ ను విజయవాడ వరకు పొడిగించాలని సిపిఐ ప్రతినిధి బృందం కర్నూల్ రైల్వే స్టేషన్ మేనేజర్ కు మెమొరాండం : కరోనా సందర్భంగా రద్దు చేసిన కర్నూలు నుండి మరియు హుబ్లీ,యశ్వంతపూర్ నుండి నడిచే ఎక్స్ప్రెస్, ప్యాసింజర్ రైళ్ల ను పునరుద్ధరించాలని సిపిఐ ప్రజాసంఘాల తరపున ఆందోళన చేసిన ఫలితం గా రైల్వే శాఖ స్పందించి మచిలీపట్నం నుండి విజయవాడ,డోన్ మీదుగా కర్నూలు వరకు మచిలీపట్నం టు కర్నూల్ ఎక్స్ప్రెస్ రైలును పునరుద్ధరించాలని చేసిన నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేస్తూనే రైల్వే శాఖ ప్రకటించిన మచిలీపట్నం టు మచిలీపట్నం మచిలీపట్నం నుండి సాయంత్రం 4:55 నుండి బయలుదేరి కర్నూలు కర్నూలుకు ఉదయం 5:45 చేరుకుని తిరిగి కర్నూలు నుండి ఉదయం 09:30 నుండి బయలుదేరి మచిలీపట్నం కు రాత్రి 9:35 వరకు నడిచే రైలు వల్ల కర్నూలు, నంద్యాల జిల్లాల ప్రజలకు ఎలాంటి సౌకర్యం కలిగించదని ఈ సమయం ఏమాత్రం ప్రజలకు సౌకర్యంగా ఉండదని పూర్వ రాజధాని కర్నూల్ నుండి డోన్ మీదుగానేటి రాజధాని విజయవాడ వరకు అన్ని వర్గాల ప్రజలు ప్రయాణించేందుకు కరోనా కు ముందు గతంలో ఉన్న పాత సమయం రాత్రి 8:30 నుండి బయలుదేరి ఉదయానికి మచిలీపట్నం చేరుకునే విధంగా మార్పు చేయాలని ఎందుకంటే ఇప్పటికే కాచిగూడ గుంటూరు , డోన్ నుండి గుంటూరు,మార్కాపురం-గుంటకల్ వరకు,నంద్యాల-కర్నూల్ వరకు అనేక ప్యాసింజర్ రైళ్లు పగటిపూట తిరుగుతున్న నేపథ్యంలో పగటిపూట మచిలీపట్నం ఎక్స్ప్రెస్ రైలు మచిలీపట్నం టు కర్నూలు ఎక్స్ప్రెస్ తిరిగి పగలు నడపడం భావ్యం కాదని,రాష్ట్ర విడిపోయిన విడిపోయిన తర్వాత 12 సంవత్సరాల గడిచినప్పటికీ పూర్వ రాజధానిగా మూడు సంవత్సరాలు నడిచిన కర్నూలు నుండి నేటి రాజధాని విజయవాడ వరకు ఒక్క ఎక్సప్రెస్ రైలు కూడా లేకపోవడం శోచనీయమని ఇప్పటికే కర్నూలు నుండి రాజధాని విజయవాడ నగరం కు అన్ని వర్గాల ప్రజానీకం ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్నందున కర్నూలు నుంచి ప్రయాణించే ప్రయాణికులు డోను,నంద్యాల నుండి విజయవాడకు వెళ్లడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నందున రైల్వే శాఖ సానుకూలంగా వ్యవహరించి మచిలీపట్నం- కర్నూలు రైలు సమయం మార్పు చేయడమే కాకుండా ప్రతిరోజు నడపాలని, కాచిగూడ నుండి గుంటూరు వరకు నడిచే ప్యాసింజర్ రైలును విజయవాడ వరకు పొడిగించి కర్నూలు, నంద్యాల ప్రజల యొక్క ఇబ్బందులను తొలగించాలని సిపిఐ ప్రతినిధి వర్గం విజ్ఞప్తి చేయడం జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.రామాంజనేయులు, కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, కర్నూల్ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి,సహాయ కార్యదర్శి మహేష్,ఎపి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పి. శ్రావణి రెడ్డి, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి వి . నాగ రాజు ఏఐవైఎఫ్ జిల్లా కె. శ్రీనివాసులు, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు యు. భద్ర కుమార్,ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి రంగస్వామి, ఏఐటియుసి నగర ఉప ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు ఉన్నారు. స్టేషన్ మేనేజర్ హామీ: సిపిఐ అందించిన వినతిపత్రం వివరాలను ప్రజల సమస్యలను రైల్వే శాఖ ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకుని వస్తామని హామీ ఇవ్వడం జరిగింది .

## డోన్‌లో రూ.13 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణానికి భూమిపూజ

**డోన్ : నంది పత్రిక అక్టోబర్ 1**డోన్ పట్టణంలోని చిగురుమాన్ పేట, త్రివర్ణ కాలనీలో రూ.13 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమక్షంలో పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా డోన్ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయిన్ల సమస్యలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, డ్రెయిన్ల నిర్మాణంతో పారిశుధ్య సమస్యలు తగ్గే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోకుండా డ్రెయిన్ల వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. డోన్ పట్టణంలోని ప్రతి ప్రాంతంలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుధ్య సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నిర్మాణంలో నాణ్యతకు ఎలాంటి రాజీ పడకూడదని సూచించారు. స్థానిక ప్రజలు కూడా పనులను పర్యవేక్షిస్తూ, ఏవైనా సమస్యలు తలెత్తితే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు.



## డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీలో ఘనంగా ఓరియంటేషన్



**కర్నూలు సిటీ నంది పత్రిక** డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీలో నూతనంగా ప్రవేశం పొందిన ఫార్మసీ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఫార్మసీ విద్య ప్రాముఖ్యత, కళాశాల నియమ నిబంధనలు, క్రమశిక్షణ, సమయపాలన, విద్యా విధానాలు, పరిశోధన ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎన్ విజయ భాస్కర్ మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో విద్యార్థులకు అనేక అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు ఔషధాల తయారీ, నాణ్యత నియంత్రణ, పరిశోధన, ఔషధ భద్రత వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. వృత్తిపరమైన నైపుణ్యాలతో పాటు నైతిక విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. కళాశాల చైర్మన్ డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, నూతన ఆవిష్కరణలు పరిశోధనల వైపు దృష్టి సారించాలని ఆకాంక్షించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్ విజయలక్ష్మమ్మ, వైస్ చైర్మన్ కైపా లహరి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులు విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి రమణ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గది బోధనతోపాటు ప్రయోగశాలల్లో ప్రాయోగిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని, ఫార్మసీ రంగంలో నిపుణులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అధ్యాపకులు విద్యార్థులకు పాఠ్య ప్రణాళిక, పరీక్షల విధానం, ప్రయోగశాలల వినియోగం, కళాశాల నియమ నిబంధనలు ఉపాధి అవకాశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, సిబ్బంది నూతన విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ 3.0 తో గ్రామీణ అభివృద్ధికి బాటలు...

### పల్లె పండుగలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మాజీ మండలాధ్యక్షులు... వంగాల శ్రీనివాస్ రెడ్డి...

**నంది పత్రిక** గడివేముల... మండలంలోని అన్ని గ్రామాలకు పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా గడివేముల మండలానికి మూడు కోట్ల 25 లక్షల రూపాయల నిధులను ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మంజూరు చేయించారు. ఇందులో భాగంగా గడివేముల మండలంలోని తిరుపాడు గ్రామంలో 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్డును మరియు కొరట మద్ది గ్రామంలో 25 లక్షలతో సిసి రోడ్డు ను మరియు దుర్వేసి గ్రామములో 25 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం నాడు టిడిపి సీనియర్ నాయకులు మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి, పాణ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్ అంగజాల గీత భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పల్లె పండుగ ద్వారా గ్రామాలను అభివృద్ధి పదంలోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. పల్లె పండుగ 3.0 లో భాగంగా మరిన్ని అభివృద్ధి పనులను మమ్మురం చేస్తున్నామని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రతి గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పాణ్యం నియోజక వర్గాన్ని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ సహాయ సహకారాలతో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధి చెందాలంటే ఒక కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలోనే వితంతువులకు మరియు అవ్వ తాతలకు 4000 రూపాయలు పింఛన్లను మరియు వికలాంగులకు 6000 రూపాయలు మంచానికి పరిమితమైన వారికి 15000 రూపాయలు ప్రతినెల ఒకటో తేదీన పింఛన్ల ఇంటి వద్దకు వచ్చి పింఛన్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, పాణ్యం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు అంగజాల కృష్ణ యాదవ్, గడిగరేవల ఆనకట్ట చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, సుగుణ చారి, గిరిబాబు, శ్రీ దుర్గా భోగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కంది శ్రీనివాసులు, ద్వారం హైమావతమ్మ, ఎంపీడీవో వాసుదేవ గుప్తా, ఏపీవో వెంకటరమణ, ఏఈ మద్దిలేటి, భాస్కర్, సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# ఘనంగా అశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో యువజనోత్సవాలు

### దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్ర కీలకం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి

**కర్నూలు సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా యువతలో దాగి ఉన్న సృజనాత్మకత, కళాత్మక ప్రతిభ, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను వెలికితీసి వారికి తగిన ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో యువజన సంక్షేమ శాఖ సెట్కూర్ కర్నూలు ఆధ్వర్యంలో అశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ వేదికగా కర్నూలు జిల్లా యువజనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. యువతలో ప్రతిభను గుర్తించి, వారికి వేదిక కల్పించడంతో పాటు నైపుణ్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసం, బాధ్యతాయుత పౌరసత్వం వైపు వారిని ప్రోత్సహించేలా కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా యువజనోత్సవాల్లో భాగంగా యువత కోసం నాటక ప్రదర్శన, జానపద గీతాలు, జానపద నృత్యాలు, చిత్రలేఖనం, కవితా రచన వంటి వివిధ సాంస్కృతిక సృజనాత్మక పోటీలను నిర్వహించారు. జిల్లాలోని వివిధ కళాశాలలు, విద్యాసంస్థల నుంచి దాదాపు 800 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కర్నూలు జిల్లా కలెక్టర్ డా ఎ సిరి ముఖ్య అతిథిగా హాజరై యువతను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్మించడంలో యువత పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం, కొత్త విషయాలను నేర్చుకోవడం, సృజనాత్మక ఆలోచనా విధానాన్ని పెంపొందించుకోవడం నేటి పోటీ ప్రపంచంలో యువతకు ఎంతో అవసరమని తెలిపారు. యువత తమలోని ప్రతిభను గుర్తించి, దానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కేవలం విద్యార్హతలకే పరిమితం కాకుండా వృత్తి నైపుణ్యాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత వంటి అంశాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా యువత తమ భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుకోవచ్చని తెలిపారు. జిల్లా యువజనోత్సవాలు యువతలోని కళాత్మక ప్రతిభను వెలికితీసేందుకు, వారికి తగిన గుర్తింపు కల్పించేందుకు ఒక మంచి వేదికగా నిలుస్తున్నాయని, ఇలాంటి కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. యువతలో అపారమైన శక్తి, ప్రతిభ, సృజనాత్మకత ఉన్నాయని, వాటిని సరైన దిశలో వినియోగించినప్పుడు వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజం దేశ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. యువత తమ బాధ్యతలను గుర్తించి క్రమశిక్షణతో ముందుకు సాగాలని, సమాజం పట్ల దేశం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా తమలో ఉన్న నైపుణ్యాలను గుర్తించి, వాటిని అభివృద్ధి చేసుకుని అవకాశాలను సృష్టించుకునే స్థాయికి ఎదగాలని సూచించారు. "యువత దేశానికి భవిష్యత్తు మాత్రమే కాదు.. వర్తమానంలోనే దేశ అభివృద్ధిలో భాగస్వాములు" అనే భావనతో ప్రతి యువకుడు తన బాధ్యతను గుర్తించి సమాజం కోసం తన వంతు కృషి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ సీఈఓ డా హరీష్ కృష్ణ మాట్లాడుతూ యువతలో ప్రతిభకు కొదవ లేదని, సరైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం, అవకాశాలు లభిస్తే వారు అద్భుతమైన విజయాలను సాధించగలరని అన్నారు. యువత తమపై నమ్మకం పెంచుకుని, నిర్దిష్ట లక్ష్యాలను ఏర్పరచుకుని, క్రమశిక్షణతో నిరంతరం కృషి చేయాలని ఆయన ప్రోత్సహించారు. "ప్రతిభకు పట్టుదల తోడైతే విజయం తప్పక సాధ్యమవుతుంది. ప్రతి యువకుడు తనలోని ప్రత్యేక సామర్థ్యాన్ని గుర్తించి, సమాజానికి ఉపయోగపడే విధంగా దానిని అభివృద్ధి చేసుకోవాలి అని ఆయన పేర్కొన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కె పద్మలతా రెడ్డి మాట్లాడుతూ యువత తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఇలాంటి వేదికలు ఎంతో అవసరమని అన్నారు. యువత తమలోని



సృజనాత్మకతను వెలికితీసి, కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. విజయం ఒక్కరోజులో రాదు నిరంతర సాధన, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో ముందుకు సాగితే ప్రతి యువతీ యువకుడు తన లక్ష్యాన్ని చేరుకోగలడు అని ఆమె యువతకు ప్రేరణనిచ్చారు. దేశ నిర్మాణంలో యువత చురుకైన పాత్ర పోషించాలని ఆమె పిలుపునిచ్చారు.

సెట్కూర్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డా కె వేణుగోపాల్ మాట్లాడుతూ యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి అవసరమైన వేదికలు అవకాశాలు కల్పించడమే యువజనోత్సవాల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. కళలు, సాహిత్యం, సృజనాత్మకత, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాల్లో యువతను ప్రోత్సహించడం ద్వారా వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.జిల్లా యువజనోత్సవాల కార్యక్రమంలో పోలీస్ శాఖకు చెందిన అధికారులు, జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, విద్యా రంగాలకు సంబంధించిన అధికారులు, యువజన సంక్షేమ శాఖ అధికారులు, సెట్కూర్ సిబ్బంది, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు. పోటీల నిర్వహణలో భాగంగా వివిధ విభాగాలకు న్యాయనిర్ణేతలను నియమించి, ప్రతిభ ఆధారంగా విజేతలను ఎంపిక చేశారు. విజేతలకు ప్రోత్సాహక బహుమతులు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు.

# ఎనిమిది రోజుల వ్యవధిలో 'మామ-అల్లుడు' మృతి

### వెలుగోడులో తీవ్ర విషాదం.. ఎస్డిపిఐ సంతాపం!



**వెలుగోడు, అక్టోబర్ 01:** కేవలం ఎనిమిది రోజుల వ్యవధిలోనే ఒకే కుటుంబానికి చెందిన మామ, అల్లుడు ఇద్దరూ వరుసగా కన్నుమూయడంతో వెలుగోడు పట్టణంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికుల కథనం ప్రకారం... వెలుగోడు పట్టణంలో గత 40 సంవత్సరాలుగా గ్రామీణ వైద్యుడిగా సేవలు అందిస్తున్న మహమ్మద్ హనీఫ్ (70సం.) స్థానికంగా మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, నంద్యాలలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు.

**గుండెపోటుతో అల్లుడి అకాల మరణం:**కాగా, హనీఫ్ అల్లుడైన షేక్ మహబూబ్ బాషా (45సం.) కూడా గత నెల 23వ తేదీన హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. స్వస్థలం బిల్లలగూడూరు అయినప్పటికీ, మహబూబ్ బాషా గత కొన్నేళ్లుగా వెలుగోడులోనే నివాసముంటున్నారు. తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎస్ డి పి ఐ:ఎనిమిది రోజుల వ్యవధిలోనే ఇంట్లోని ఇద్దరు పెద్దదిక్కులను కోల్పోవడంతో ఆ కుటుంబం కోలుకోలేని శోకసంద్రంలో మునిగిపోయింది. మహమ్మద్ హనీఫ్, మహబూబ్ బాషాల అకాల మరణం పట్ల సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఎస్ డి పి ఐ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గత నాలుగు దశాబ్దాలుగా ప్రజలకు వైద్య సేవలందించిన హనీఫ్ కుటుంబానికి పార్టీ తరఫున సానుభూతి తెలిపారు. స్థానికులు, బంధుమిత్రులు ఆ కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నరేంద్రమోదీ 75 జన్మదినోత్సవం 25 సంవత్సరాలు రాజకీయ ప్రస్థానం పోస్టర్లు విడుదల చేస్తున్న బిజెపి నంద్యాల ఇంచార్జ్ వేల్పుల గోపాల్



**కర్నూలు సిటీ నందిపత్రిక** నంద్యాల జిల్లా నగరంలో బిజెపి కార్యాలయం నందు ప్రియతమ నరేంద్రమోదీ 75 జన్మదినం మరియు 25 సంవత్సరాలు సుపరిపాలన దివస్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తప్పెట ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమనకి ముఖ్యఅతిథి నంద్యాల జిల్లా ఇంచార్జి వేల్పుల గోపాల్ పూర్తిచేసుకున్న సందర్భంగా 75 గంటల డప్పు కళాకారుల ప్రదర్శన, 75/25 భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75 గంటల డప్పు కళాకారుల ప్రదర్శన 25 ఏళ్ల ప్రజా సేవా సంకల్పం 7 బుధవారం, సాయంకాలం 4.00 గంటలకు ప్రారంభం 10 శనివారం సాయంకాలం 4.00 గంటలకు ముగింపు కార్యక్రమం విజా జహాత తారకరామా స్టేడియం, యస్ వి యూనివర్సిటీ తిరుపతి భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ ఎస్ సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పసతల సురేష్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని డప్పు కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆకాంక్షిస్తున్నాము ఈకార్యక్రమంలో బిజెపి యస్ సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు రాజు నాగేష్ శివ శంకర్ పవన్ ఆంజనేయులు ప్రభాకర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అహింసనే ఆయుధంగా మలచిన మహాత్ముడు.. మహాత్మా గాంధీ

భారతదేశ చరిత్రలో అక్టోబర్ 2వ తేదీకి ఒక సువర్ణ అధ్యాయం ఉంది. ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి, అసామాన్య పోరాట పటిమతో, అహింస అనే బ్రహ్మాస్త్రంతో దేశానికి స్వాతంత్య్రం సాధించిపెట్టిన జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ పుట్టిన రోజు ఇది. కేవలం భారతదేశమే కాదు, ప్రపంచమంతా ఆయన జయంతిని 'అంతర్జాతీయ అహింసా దినోత్సవం'గా సగర్వంగా జరుపుకుంటోంది. బానిస సంకెళ్లలో మగ్గుతున్న భరతమాతకు విముక్తి కల్పించిన ఆ మహనీయుని త్యాగాలు, ఆశయాలు నేటి తరానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకం.

**విలాసాలను వదిలి.. దేశం కోసం సర్వస్వ త్యాగం**

గాంధీజీ జీవితమే ఒక మహా త్యాగం. లండన్‌లో న్యాయశాస్త్రం అభ్యసించి, దక్షిణాఫ్రికాలో మంచి పలుకుబడి ఉన్న న్యాయవాదిగా స్థిరపడిన ఆయన.. కోట్లు గడించే అవకాశం ఉన్నా విలాసవంతమైన జీవితాన్ని వదులుకున్నారు. తన మాతృభూమి కోసం బార్-అట్-లా లాంటి ఖరీదైన వృత్తిని పక్కనపెట్టారు. రైలు ప్రయాణంలో ఎదురైన జాతి వివక్ష ఆయనలో రగిల్చిన స్వాతంత్య్ర కాంక్ష, దేశం వైపు అడుగులు వేసేలా చేసింది.భారతదేశానికి తిరిగొచ్చాక దేశంలోని పేద రైతులు, ప్రజల దయనీయ స్థితిగతులను చూసి ఆయన చలించిపోయారు. ఖరీదైన విదేశీ దుస్తులను విడనాడి, ప్యారిస్ బూట్లు, సూట్లు తీసి పక్కనపెట్టి, జీవితాంతం ఒక సాధారణ చేనేత వస్త్రాన్ని (ఖద్దరు) మాత్రమే ధరించిన గొప్ప మహర్షి ఆయన. తనకంటూ ఎలాంటి ఆస్తులు కూడబెట్టుకోకుండా, దేశ ప్రజల స్వేచ్ఛనే తన ఆస్తిగా భావించిన నిస్వార్థ జీవి గాంధీ. లాఠీలు, జైళ్లు.. రక్తం చిందించకుండానే బ్రిటిష్ రాజ్యంపై సమరం బ్రిటిష్ వారి తుపాకులకు, ఫిరంగులకు ఎదురొడ్డి నిలబడాలంటే కత్తులు, బాంబులు అవసరం లేదని, 'సత్యం, అహింస'లే అసలైన ఆయుధాలని ప్రపంచానికి చాటిచెప్పారు బాపూజీ.

**దండి యాత్ర (ఉప్పు సత్యాగ్రహం):** సామాన్యుడి సొంతమైన ఉప్పుపై పన్ను విధిస్తే, ఆ దారుణాన్ని ఎదిరిస్తూ 24 రోజుల పాటు 390 కిలోమీటర్లు కాలినడకన దండి వరకు సాగిన యాత్ర బ్రిటిష్ సామ్రాజ్య పునాదులను కదిలించింది.

**జైలు జీవితం:** స్వాతంత్య్ర పోరాటంలో భాగంగా గాంధీజీ ఎన్నోసార్లు లాఠీ దెబ్బలు తిన్నారు. భారతదేశంలోనూ, దక్షిణాఫ్రికాలోనూ కలిపి సుమారు 6 సంవత్సరాలకు పైగా చీకటి కొట్టుల్లో కఠిన కారాగార శిక్షలు అనుభవించారు. ఆమరణ నిరాహార దీక్షలు: తన ఆశయ సాధన కోసం, ప్రజల హక్కుల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పలుమార్లు ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టారు. శరీరం ఎండిపోయినా, ఆయనలోని స్ఫూర్తి ఏనాడూ సడలలేదు.

సామాజిక సమానత్వం కోసం: కేవలం రాజకీయ స్వాతంత్య్రమే కాకుండా సామాజిక స్వాతంత్య్రం కోసం ఆయన ఎంతో శ్రమించారు. అంటరానితనాన్ని రూపుమాపడానికి దళితులను 'హరిజనులు'గా పిలిచి వారి అభ్యున్నతికి కృషి చేశారు. హిందూ-ముస్లిం ఐక్యత కోసం ప్రాణాలొడ్డి పోరాడారు.

**నేటి సమాజానికి ఆదర్శనీయం** "నీవు సమాజంలో ఏ మార్పునైతే కోరుకుంటున్నావో, ఆ మార్పు ముందు నీతోనే మొదలు కావాలి" అన్నది గాంధీజీ సిద్ధాంతం. ద్వేషం, స్వార్థం పెరిగిపోతున్న నేటి ఆధునిక సమాజంలో సత్యం, అహింస, శాంతి, సహనం లాంటి గాంధేయవాద సూత్రాలు అత్యంత ఆవశ్యకం. పర్యావరణ పరిరక్షణ, గ్రామ స్వరాజ్యం, స్వదేశీ వస్తువుల వాడకం వంటి అంశాలపై ఆయన దశాబ్దాల



క్రితమే చెప్పిన మాటలు నేటి గ్లోబల్ వార్మింగ్, ఆర్థిక మాంద్యం కాలంలో మనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఈ గాంధీ జయంతి సందర్భంగా ఆ మహాత్ముని ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన చూపిన శాంతి మార్గంలో అడుగులు వేయడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి.

**సేకరణ:** పెరుమాళ్ళ వెంకట సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

## పల్లె పండుగ తోనే గ్రామాల అభివృద్ధి.



**రుద్రవరం (ప్రతినిధి అక్టోబర్ 01 (నంది పత్రిక):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె పండగ 3.0 తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మండల టిడిపి ఉపకన్వీనర్ మీసాల లక్ష్మీ నరసయ్య ( చిన్నక్రిష్ణ) అన్నారు. గురువారం టి లింగం దిన్నె గ్రామంలో నిర్వహించిన పల్లె పండగ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ టి. లింగందిన్నె గ్రామ పంచాయతీలో మొదటి విడుత 16.లక్షలు రెండో విడత 10.లక్షలు మోడో విడత 9.లక్షలు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మంజూరు చేయడం జరిగిందన్నారు. మొదటి విడతకు గాను టి. లింగందిన్నె గ్రామ పంచాయతీ మజారా రామాపురం గ్రామం లో మొదటి విడత నిధులతో రోడ్డు వేయడం జరిగిందన్నారు. రెండో విడతకు గాను టి. లింగందిన్నె లో గ్రామంలో సిసి రోడ్డు వేశామన్నారు. మూడో విడతకు గాను టి. లింగందిన్నె గ్రామ పంచాయతీలో 5.లక్షలు టి. లింగందిన్నె గ్రామ పంచాయతీలో మజారి రామాపురం గ్రామానికి 4.లక్షలు నిధులతో రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శివ ఇంజనీరింగ్ అసిస్టెంట్ హుసేని, విప్పిరామ్ టి వి ప్రసాద్ రెడ్డి ఏ ఎం జి రామ్ జి ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీ నరసయ్య టిడిపి నాయకులు మూడు మేకల శివయ్య, నంద్యాల విక్రం రెడ్డి, నంద్యాల దద్దగిరి రెడ్డి, సొసైటీ చైర్మన్ కురువ వెంకట నరసింహుడు నంద్యాల శివారెడ్డి స్కూల్ చైర్మన్ కమ్మరి రాఘవాచారి నంద్యాల రామిరెడ్డి నిమ్మకాయల రాముయ్య ఏకాస్నీ నిర్మాపకులు మద్దిలేటి అయ్యా వీరితోపాటు ఐక్క బాల వెంకటయ్య కొసనకోటి సురేషులు ఈ కార్యక్రమం నందు పాల్గొన్నారు.

# గ్లోబల్ హార్టికల్చర్ హబ్ పై విస్తృత అవగాహన

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 01(నంది పత్రిక):-** 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్' కార్యక్రమం లక్ష్యాలు, రైతులకు చేకూరే ప్రయోజనాలు, ఉద్యాన రంగ అభివృద్ధి అవకాశాలపై గ్రామీణ ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కళాకారులను సూచించారు. జిల్లాలో కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కళాజాత నిర్వహించనున్న ప్రచార రథాన్ని గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నంద్యాల జిల్లాలోని 20 గ్రామాల్లో కళాజాత బృందం పర్యటించి, ప్రజలకు కార్యక్రమ ఉద్దేశాలు, ఉద్యాన పంటల సాగు ద్వారా రైతులకు అందుబాటులోకి వచ్చే అవకాశాలు, ఉద్యాన రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరిస్తుందని తెలిపారు. కళాజాత ద్వారా ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో కార్యక్రమ సందేశాన్ని చేరవేయాలని కలెక్టర్ కళాకారులకు సూచించారు. ముఖ్యంగా రైతులు, యువత, మహిళలు తదితర వర్గాలకు ఉద్యాన పంటల ఆధునిక సాగు విధానాలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్, ఎగుమతుల అవకాశాలపై అవగాహన కల్పించేలా ప్రదర్శనలు రూపొందించాలని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఉద్యాన రంగానికి ఉన్న విస్తృత అవకాశాలను సద్వినియోగం చేసుకుని రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజల్లో స్పష్టమైన అవగాహన ఏర్పడేలా కళాజాత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.



# చిన్నారులకు పోషకాహారం అందేలా చర్యలు

### పోలూరు అంగన్వాడీ కేంద్రం-1ను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 01(నంది పత్రిక):-** అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య పరిరక్షణ సేవలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. గురువారం నంద్యాల మండలం పోలూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-1ను జిల్లా కలెక్టర్ సందర్శించి, కేంద్రంలో అందుతున్న సేవలను పరిశీలించారు. చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి చదువు, ఆటలు, ఆహారపు అలవాట్లు, ఆరోగ్య పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. చిన్నారుల అభ్యసన సామర్థ్యం, చురుకుదనాన్ని పరిశీలిస్తూ వారితో సరదాగా మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న ప్రీ-స్కూల్ విద్య, పౌష్టికాహారం, ఆరోగ్య సేవలపై సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల హాజరు, బరువు, ఎత్తు, ఆరోగ్య పరిస్థితులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పోషకాహార లోపం ఉన్న చిన్నారులను గుర్తించి, వారికి అవసరమైన పోషకాహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం నిర్దేశిత ప్రమాణాల మేరకు సక్రమంగా అందేలా పర్యవేక్షించాలని అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణతో పాటు బాల్యదశ నుంచే విద్య, పోషణ, ఆరోగ్యం, సృజనాత్మక అభ్యసనకు అనుకూలమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రంలోని పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, పరిసరాల పారిశుద్ధ్యం, మౌలిక వసతులను కలెక్టర్ పరిశీలించారు. కేంద్రాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, సురక్షితంగా, చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

# శ్రీవాసవి వృద్ధాశ్రమంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**నంద్యాల, అక్టోబర్ 01 ( నంది పత్రిక)**నంద్యాల జిల్లా చాబోలు గ్రామంలోని శ్రీ వాసవి వృద్ధాశ్రమంలోగురువారం జిఎఇ యల్లూరు వైద్యాధికారి డా. శ్రీరామ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయుష్ శాఖ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో ప్రభుత్వ హోమియోపతి డిస్పెన్సరీ వైద్యాధికారి డా. అరుణప్రభ్రమంలోని వృద్ధులను పరీక్షించి, అవసరమైన వారికి వైద్య సేవలు అందించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య పరిస్థితిని బట్టి అవసరమైన వారికి ఫిజియోథెరపీ సేవలులని అందించి, వ్యాయామాలు, ఆరోగ్యకరమైన వృద్ధాప్యం, పోషకాహారం మరియు జీవనశైలి మార్పులపై అవగాహన కల్పించారు.శిబిరంలో సుమారు 100 మంది వృద్ధులకు రక్త పరీక్షలు నిర్వహించారు. మధుమేహం, అధిక రక్తపోటు (ఎబీ), గుండె సంబంధిత వ్యాధులు (ఐఎఏ), ఆర్థరైటిస్, పక్షవాతం (ఐఎూ) తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని పరీక్షించి, అవసరమైన వైద్య సలహాలు మరియు మందులను ఉచితంగా అందించారు.వృద్ధుల్లో దీర్ఘకాలిక వ్యాధులను ముందుగానే గుర్తించడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, సరైన పోషకాహారం తీసుకోవడం, తగిన శారీరక వ్యాయామం చేయడం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన వృద్ధాప్యాన్ని సాధించవచ్చని వైద్యులు సూచించారు.ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా ఐఏసీఏ డా. సర్దార్భాయి గారులిలి మరియు ఐఇఋఐ డా. లలిత మార్గదర్శకత్వం అందించారు.శ్రీ వాసవి వృద్ధాశ్రమం తరఫున అధ్యక్షులు శ్రీ మారం వెంకట శేషయ్య గారు కార్యదర్శి శ్రీ కల్వ సివ సత్యనారాయణ వైద్య శిబిరానికి అవసరమైన సహకారం అందించారు.వృద్ధులకు వైద్య, ఫిజియోథెరపీ, ఆయుష్ మరియు పోషకాహార సేవలను ఒకే వేదికపై అందించడం ద్వారా ఈ మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. 100 రక్త పరీక్షలు । ఉచిత వైద్య పరీక్షలు । ఉచిత మందుల పంపిణీ । ఆయుష్ సేవలు । ఫిజియోథెరపీ । పోషకాహార అవగాహన । ఆరోగ్యకరమైన వృద్ధాప్యంపై అవగాహన



# పేదల సేవలో 2.0 ద్వారా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు







## గ్రామస్థాయిలో ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే లక్ష్యం
## నంద్యాల ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
## మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రాధాన్యత

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 01(నంది పత్రిక):-** గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపడంతో పాటు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. నంద్యాల మండలం పోలూరు గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో భాగంగా చేపట్టిన 'పేదల సేవలో 2.0' కార్యక్రమంలో మంత్రి, కలెక్టర్ పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ, సాగునీటి ప్రాజెక్టులు, పట్టణ విస్తరణతో నంద్యాల ప్రాంతం క్రమంగా అభివృద్ధి పథంలో పయనించిందన్నారు. కేసీ కెనాల్, గాలేరు-నగరి సుజల స్రవంతి వంటి సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నీటి లభ్యత పెరగడంతో వ్యవసాయ రంగం బలోపేతమై, ప్రజల ఆర్థిక పరిస్థితుల్లో మార్పు వచ్చిందన్నారు. నంద్యాల పట్టణ విస్తరణకు అనుగుణంగా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారులు, డ్రైనేజీ, ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేద కుటుంబాలకు మెరుగైన నివాస వసతి కల్పించేందుకు 'హౌసింగ్ ఫర్ ఆల్' కింద గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలాన్ని అందించే విధానాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కుటుంబాల భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఇళ్ల స్థలాల కేటాయింపులో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ప్రజల సమస్యలను వారి వద్దకే వెళ్లి తెలుసుకుని పరిష్కరించే దిశగా పాలనను మరింత ప్రజలకు చేరువ చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. భూ సరిహద్దులు, రీ-సర్వే, ఇతర రెవెన్యూ సంబంధిత సమస్యలను జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారుల సమక్షంలో పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని చెప్పారు.

**మార్గదర్శి బంగారు కుటుంబాలతో పేద కుటుంబాలకు అండ - జిల్లా కలెక్టర్**

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, గ్రామసభల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు గ్రామాల అవసరాలను గుర్తించి మౌలిక వసతులు, అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. రానున్న 15 నెలల్లో ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. పేద కుటుంబాల జీవన ప్రమాణాలు, విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు 'మార్గదర్శి బంగారు కుటుంబం' కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 50 వేల కుటుంబాలను 5 వేల మంది దాతలు దత్తత తీసుకుని ఆర్థిక సహాయంతో పాటు బ్యాంకు రుణాలు, ఉపాధి, విద్యా సహకారం, మార్గదర్శకత్వం అందిస్తున్నారని తెలిపారు.

**విద్య, రైతు సంక్షేమం, యువత ఉపాధికి ప్రాధాన్యత**

'తల్లికి వందనం' ద్వారా పాఠశాలకు వెళ్లే పిల్లలకు రూ.15 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో మొత్తం రూ.20 వేల సహాయం అందుతోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహిస్తూ, ఒక్కో మేళాలో కనీసం 1,500 మందికి ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. ఆటో వాహనదారులకు ఇన్సూరెన్స్, మరమ్మతుల కోసం రూ.10 వేల సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

**రీ-సర్వే పూర్తి చేసి పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ**

పోలూరు గ్రామంలో భూ రీ-సర్వే పూర్తయిందని, భూముల విస్తీర్ణం, సరిహద్దులను నిర్ధారించి పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రీ-సర్వే సమస్యలను తహసీల్దార్, సర్వేయర్ల ద్వారా పరిష్కరిస్తామని చెప్పారు. జిల్లాలో డిసెంబర్ నాటికి రీ-సర్వే, మార్చి నాటికి 100 శాతం పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ పూర్తి చేయడం లక్ష్యమన్నారు.

**అర్హులకు ఇళ్ల స్థలాల కల్పన** గ్రామాల వారీగా ప్రభుత్వ భూములను గుర్తించి, లభ్యత మేరకు లేఅవుట్లు రూపొందించి అర్హులకు ఇళ్ల పట్టాలు అందించే ప్రక్రియను 10 నుంచి 15 రోజుల్లో చేపట్టనున్నట్లు తెలిపారు.

'హౌసింగ్ ఫర్ ఆల్'కు పోలూరు నుంచి 26 దరఖాస్తులు అందాయని, అర్హులు స్వర్ణ గ్రామ్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**పోలూరు పాఠశాల అభివృద్ధికి చర్యలు**

ముందా తుఫాన్‌తో దెబ్బతిన్న పోలూరు పాఠశాల ఆవరణను రూ.5 లక్షలతో లెవలింగ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మిగిలిన ఆటస్థలాన్ని సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేయడంతో పాటు ఉర్దూ పాఠశాల దెబ్బతిన్న కాంపౌండ్ వాల్‌ను సుమారు రూ.10 లక్షలతో పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాల పరిశుభ్రత, పారిశుధ్యం, శ్మశాన వాటికల నిర్వహణ, మౌలిక వసతుల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. 'మన గ్రామం - మన బాధ్యత' భావనతో ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పింఛన్

## పోలూరు గ్రామంలో పింఛన్ పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 01(నంది పత్రిక):-** సామాజిక భద్రత, ఆర్థిక చేయూత లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పింఛన్ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. నంద్యాల మండలం పోలూరు గ్రామంలో గురువారం నిర్వహించిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, పింఛన్ అందుకున్న లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరియడం సంతోషంగా ఉందన్నారు. పింఛన్ పంపిణీ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి నెలా నిర్ణీత సమయంలో పింఛన్ల పంపిణీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్ అందేలా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. జిల్లాలో 2.09 లక్షల మందికి సుమారు రూ.92 కోట్ల పింఛన్లు - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా నంద్యాల జిల్లాలో ప్రతి నెలా 16 రకాల పింఛన్లను సుమారు 2.09 లక్షల మంది లబ్ధిదారులకు రూ.92 కోట్ల మేర పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి రాజ్ కుమారి తెలిపారు. వివిధ కేటగిరీలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు పింఛన్లు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పూర్తిస్థాయి వైకల్యం, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు తదితర ప్రత్యేక కేటగిరీలకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పెంచిన మొత్తాలు అందుతున్నాయని వివరించారు. ఒంటరి మహిళా పింఛన్‌కు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. అర్హత కలిగిన వారికి నిబంధనల మేరకు పింఛన్ మంజూరయ్యేలా అధికారులు దరఖాస్తులను పరిశీలించాలని



కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులకు పింఛన్ పంపిణీతో పాటు వారి సమస్యలను తెలుసుకుని, అవసరమైన ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. పింఛన్ పంపిణీ ప్రక్రియలో పారదర్శకత, సమయపాలనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, తహసీల్దార్ శ్రీవాణి, ఎంపీడీవో సుగుణశ్రీ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా బెళగల్ మండలం పోలకల్ గ్రామంలో రబీ సీజన్‌కు సంబంధించి రైతులకు సబ్సిడీపై వేరుశెనగ విత్తనాలను పంపిణీ చేసిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి భారం తగ్గించి, నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతులు సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.అదేవిధంగా పశుపోషణకు ప్రోత్సాహం అందించే ఉద్దేశంతో రైతులకు సబ్సిడీపై గడ్డి విత్తనాలను కూడా ఎమ్మెల్యే పంపిణీ చేశారు. రైతుల ఆదాయం పెంపు, వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చేలా ముందుకు సాగుతున్నాయని ఎమ్మెల్యే దస్తగిరి తెలిపారు.ఈ కార్యక్రమంలో బెళగల్ మండల ఎంపీడీఓ , అగ్రికల్చర్ ఆఫీసర్ , ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ , పోలకల్ పంచాయతీ సెక్రటరీ ,జనసేన కోడుమూరు ఇంచార్జి అకేపోగు రాంబాబు , బెళగల్ మండల కన్వీనర్ చంద్రశేఖర్, నాయకులు తిమ్మప్ప, అమర్,వీరన్న గౌడ్, ధనుంజయ, నాగరాజు, ఎక్స్ ఎంపీటీసీ యాకోబు, గుండ్రేవుల బాబు, గుండ్రేవుల ఎక్స్ ఎంపీటీసీ చాంద్, తిమ్మం దొడ్డి సూరి, బ్రాహ్మణదొడ్డి బాబు, మారందొడ్డి సోమప్ప, కొత్తకోట హరి, ముడుమల పౌలు, ఈర్లదిన్నె వెంకటేష్ రెడ్డి, కె సింగారం మల్లేష్, చెరువు పల్లె రాజు, హనుమంత్ గౌడ్, తిమ్మం దొడ్డి దస్తగిరి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవా సంకల్ప్ అభియాన్ అంగన్వాడి ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** సేవా సంకల్ప్ అభియాన్ అంగన్‌వాడీ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా బెలగల్ మండలం పోలకల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సందర్శించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, విద్యా కార్యక్రమాలు, మౌలిక వసతులను పరిశీలించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే దస్తగిరి అన్నారు. ఈ కార్యక్రమంలో బెళగల్ మండల ఎంపీడీఓ , అగ్రికల్చర్ ఆఫీసర్ , ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ , పోలకల్ పంచాయతీసెక్రటరీ ,జనసేన కోడుమూరు ఇంచార్జి అకేపోగు రాంబాబు , బెళగల్ మండల కన్వీనర్ చంద్రశేఖర్, నాయకులు తిమ్మప్ప, అమర్,వీరన్న గౌడ్, ధనుంజయ, నాగరాజు, ఎక్స్ ఎంపీటీసీ యాకోబు, గుండ్రేవుల బాబు, గుండ్రేవుల ఎక్స్ ఎంపీటీసీ చాంద్, తిమ్మం దొడ్డి సూరి, బ్రాహ్మణదొడ్డి బాబు, మారందొడ్డి సోమప్ప, కొత్తకోట హరి, ముడుమల పౌలు, ఈర్లదిన్నె వెంకటేష్ రెడ్డి, కె సింగారం మల్లేష్, చెరువు పల్లె రాజు, హనుమంత్ గౌడ్, తిమ్మం దొడ్డి దస్తగిరి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కు కొత్త బాస్..

దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డీఎఫ్‌సీకి నూతన సారథి రానున్నారు. బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ), చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా అనుప్ బగ్చీని నియమిస్తున్నట్లు బ్యాంక్ బోర్డు ప్రకటించింది. ప్రస్తుత ఎండీ, సీఈవో శశిధర్ జగదీశన్ స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. అనుప్ బగ్చీ నియామకంతో పాటు ఆయన వేతన ప్యాకేజీకి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అక్టోబర్ 1న ఆమోదం తెలిపింది

## జమ్మినగర్ తండాలో ఘనంగా 'అంగన్వాడీ ఉత్సవాలు': పౌష్టికాహారం, చిరుధాన్యాలపై అవగాహన!



**వెలుగోడు, అక్టోబర్ 01 (నంది పత్రిక):** తల్లి, బిడ్డల ఆరోగ్య పరిరక్షణకు పౌష్టికాహారమే పునాది అని, ప్రతీ ఒక్కరూ పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని వెలుగోడు మండల పరిధిలోని జమ్మినగర్ తండా అంగన్వాడీ కేంద్రం-6 టీచర్ జి. నాగలక్ష్మి పేర్కొన్నారు. 'అంగన్వాడీ ఉత్సవాల' కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం మరియు చిరుధాన్యాల (మిల్లెట్స్) ప్రాముఖ్యతపై గ్రామస్తులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పలు సేవలను, పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తీసుకోవాల్సిన సమతుల ఆహారం, చిరుధాన్యాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి సమగ్రంగా వివరించారు.

**ఉత్సాహంగా క్విజ్ పోటీలు బహుమతుల ప్రదానం:** ఉత్సవాల్లో భాగంగా పౌష్టికాహారం, ఆరోగ్య సూత్రాలపై మహిళలకు, గర్భిణులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొనగా, విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మినగర్ తండా గ్రామస్తులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. మరియు చెంచు కాలనీలో ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంప్: ప్రభుత్వ ఆయుర్వేదిక్ మందులను వాడటం వలన ఎటువంటి పార్శ్వ ప్రభావాలు (సైడ్ ఎఫెక్ట్స్) ఉండవని, ఆరోగ్య పరిరక్షణకు ఇవి ఎంతగానో దోహదపడతాయని డాక్టర్ సురేష్ తెలిపారు. వెలుగోడు గ్రామంలోని అప్పిరాజు కుంట సెంటర్ ఏరియా పరిధిలోని చెంచు కాలనీలో బుధవారం ప్రత్యేక ఆయుర్వేద మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేదిక్ మందుల ప్రాముఖ్యత మరియు వాటి వాడకంపై అక్కడి ప్రజలకు డాక్టర్ సురేష్ సవివరంగా అవగాహన కల్పించారు. అనంతరం కాలనీవాసులకు ఉచితంగా ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్‌తో పాటు ఏఎన్ఎం మంగమ్మ, పి. అనితా భాయి, ఆశా వర్కర్ రత్నమ్మ మరియు స్థానిక చెంచు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## నమో వనం పథకంను విజయవంతం చేద్దాం

### జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 01(నంది పత్రిక):-** నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నమో వనం (నమో వనం) పథకం అమలుకు ప్రతిపాదించిన స్థలాన్ని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ డి ఎఫ్ ఓ మల్లీశ్వరి, ఆర్ డి ఓ విశ్వనాథం, అర్బన్ తహసీల్దార్ శ్రీనివాసులు తో కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నమో వనం పథకం కోసం గుర్తించిన స్థలాన్ని పరిశీలించారు. పథకం అమలుకు అవసరమైన స్థల పరిస్థితులు, అందుబాటులో ఉన్న వనరులు, మొక్కల పెంపకం మరియు సంబంధిత ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. నమో వనం పథకం ద్వారా పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం, ప్రజల్లో మొక్కల పెంపకంపై అవగాహన కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

## అనారోగ్య బాధితురాలిని ఆదుకున్న శాలివాహన సంఘం



**బనగానపల్లె అక్టోబర్ 1 నంది పత్రిక** రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యి అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలిని బనగానపల్లె శాలివాహన సంఘం ఆర్థిక సహాయంతో ఆదుకుంది నంద్యాల పట్టణం దేవ నగర్ కు చెందిన కుమ్మరి శశికళకు 30,000/- వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు సందర్భంగా శాలివాహన సంఘం సభ్యులు మాట్లాడుతూ కుమ్మరి శశికళ రెండు సంవత్సరాలు క్రితం నుంచి రెండు కిడ్నీలు ఫెయిల్ అయిపోయి తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడతా ఉందని తెలుసుకున్న మేము ఆమెకు డయాలసిస్ నుండి ఆపరేషన్ చేస్తే గాని శశికళ బ్రతికే పరుస్థితులు లేవని గుర్తించిన నంద్యాల జిల్లా శాలివాహన సంక్షేమ సంఘం వారు ఈ విషయాన్ని శాలివాన సంఘం అన్నివాట్సాప్ గ్రూపుల్లో తెలియజేయడం జరిగింది.ఈ నేపథ్యంలో విషయం గుర్తించిన బనగానపల్లె నియోజకవర్గం శాలివాన సంక్షేమ సంఘం సంక్షేమ సంఘం నాయకులతో అందరితో మాట్లాడి బనగానపల్లి నియోజకవర్గ శాలివాహ సంక్షేమ సంఘం నాయకులు కులబంధులు కర్నూల్ సంక్షేమ సంఘం నుండి కొందరు దాతల సహకారంతో గురువారం శశికళకు రూ.30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది శశికల అనారోగ్య పరిస్థితులపై మీడియాలో వార్తలు ప్రచురించినప్పటికీ ఇంతవరకు ప్రభుత్వం స్పందించకపోవడం శశికళను ప్రభుత్వం వారు ఆదుకోకపోవడం దురదృష్టం అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వారు స్పందించి కుమ్మరి శశికళ ఆపరేషన్కు కావలసిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తా ఉన్నాం ఈ కార్యక్రమంలో సురేష్ సొంగలరవి పాతపాడు శివరామకృష్ణ పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**కర్నూలు సిటీ నంది పత్రిక** అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. గురువారం కల్లూరు అర్బన్ 28 వ వార్డ్ దూపాడు గ్రామంలో ఎన్టీఆర్ సామాజీక పింఛన్ల పంపిణీలో భాగంగా ఇంటింటికి వెళ్లి పాణ్యశీ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి అర్హులందరికీ పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అందుతున్న సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ రెండేళ్ల పాలనలో 1వ తేదీనే పింఛన్ అందజేస్తున్నామని ప్రజలకు చెప్పారు ఈ కార్యక్రమంలో ఏపీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగముని, కర్నూలు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్, సివిల్ సప్లైస్ మెంబర్ కాట్రవత్ మధు నాయక్, గ్రామ నాయకులు లోకేష్, శేఖర్, బలరాం, సూరి, లక్ష్మీపురం గ్రామ నాయకులు ఆకేపోగు వెంకటస్వామి, పుల్లారెడ్డి, మారెన్న, వేముల హరి, శివ, పెద్దటేకూరు తరుణ్ రెడ్డి, సురేష్, మాజీ ఎంపీటీసీ ముని స్వామి తదితరులు పాల్గొన్నారు.



# పేదల సేవలో 2.0 ద్వారా సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులందరికీ అందేలా చర్యలు





## ప్రతి నెలా 2.19 లక్షల మందికి రూ.95 కోట్ల నుంచి రూ.98 కోట్ల వరకు పింఛన్ల పంపిణీ... విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కొత్తగా 45 వేల పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 1 నందిపత్రిక** భీమవరం 8వ వార్డు కంకరదొడ్డి చినరంగనిపాలెం వద్ద జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన గురువారం నిర్వహించిన 'పేదల సేవలో 2.0' గ్రామ సభ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి, జిల్లా కలెక్టర్ పింఛన్ల పంపిణీతో పాటు, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. తొలత వార్డుల పర్యటించి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.రాష్ట్ర విద్యుత్ శాఖ, పశ్చిమగోదావరి జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, జిల్లాలో సుమారు 2.19 లక్షల మందికి రూ.95 కోట్ల మేర పింఛన్లు ప్రతి నెల అందిస్తున్నట్లు తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 45 వేల పింఛన్లకు సంబంధించి పరిశీలన పూర్తయి ప్రభుత్వానికి పంపినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన వెంటనే అర్హులైన వారికి పింఛన్లు అందించే చర్యలు చేపడతామన్నారు. పింఛన్ పొందుతున్న వ్యక్తి మరణించిన సందర్భంలో అర్హత ఉన్న కుటుంబ సభ్యులైన ఆ వ్యక్తి భార్యకు పింఛన్ అందించే విధానాన్ని కూడా ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ నెలలో అలాంటి 184 మంది అర్హులకు పింఛన్లు అందించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ప్రతి నెల మొదటి తేదీలో ప్రజలతో మమేకమయ్యే రోజుగా వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి సూచించినట్లు మంత్రి తెలిపారు. గ్రామాలు, వార్డులు, సచివాలయాల పరిధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీతో పాటు ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ సిలిండర్ పథకం, రేషన్ పంపిణీ, పారిశుద్ధ్యం, స్వయం సహాయక సంఘాల రుణాలు తదితర ప్రభుత్వ కార్యక్రమాలు సక్రమంగా అమలు అవుతున్నాయా లేదా పరిశీలించాలని సూచించారు.ప్రజలకు ఎదురయ్యే సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చివరి స్థాయి వరకు చేరేలా చూడటమే 'పేదల సేవలో 2.0' ప్రధాన లక్ష్యమని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పింఛన్లను పెంచి అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం నెలకు రూ.4,000 పింఛన్‌తో పాటు డయాలసిస్ రోగులకు రూ.10,000, 100 శాతం దివ్యాంగులకు రూ.15,000 వరకు పింఛన్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో సుమారు 62 లక్షల మందికి పింఛన్లు అందిస్తూ, సుమారు రూ.33 వేల కోట్లను ఖర్చు చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. విద్యార్థులకు ఆర్థిక సహాయం, ఉచిత భోజనం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా లేదా అనే విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ సభల్లో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను కేవలం తీసుకోవడంతో సరిపెట్టకుండా, వాటి పరిష్కార స్థితిని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. పరిష్కరించగల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించి, సాధ్యం కాని అంశాలను కూడా ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ప్రజలు ఇంటిపై సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కోటి సౌర కనెక్షన్ల ఏర్పాటుకు ప్రోత్సాహం అందిస్తోందన్నారు. మూడు కిలోవాట్ల సౌర విద్యుత్ వ్యవస్థకు సుమారు రూ.78 వేల వరకు సబ్సిడీ అందుతోందని, మిగిలిన మొత్తానికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకునే వారికి సులభంగా రుణాలు అందేలా బ్యాంకర్లతో సమన్వయం చేస్తామని చెప్పారు.పశ్చిమ గోదావరి జిల్లాలో ఇప్పటికే సుమారు 11 వేల మంది సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నారని, ఇంకా సుమారు 10 వేల కనెక్షన్లు ఏర్పాటు చేయాల్సి ఉందని తెలిపారు. వాటిని కూడా నెల రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సౌర విద్యుత్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించి, ఎక్కువ మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు.విద్యుత్ డిమాండ్ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో సౌర విద్యుత్ వినియోగం ద్వారా ప్రజలు తమ ఇళ్ల అవసరాలకు కొంత మేర విద్యుత్‌ను స్వయంగా ఉత్పత్తి చేసుకోవచ్చని మంత్రి తెలిపారు. కొత్తగా ఇళ్లు నిర్మించుకునే సమయంలోనే విద్యుత్ కనెక్షన్‌తో పాటు సౌర విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకునే విధానాన్ని ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం సంక్షేమంతో పాటు రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి కూడా పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని మంత్రి తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా రహదారులు, ఇతర అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. మున్సిపాలిటీల అభివృద్ధికి కూడా నిధులు విడుదల అవుతున్నాయని, భీమవరం మున్సిపాలిటీకి హెమ్ పథకం సుమారు రూ.43 కోట్ల ద్వారా నిధులు వచ్చినట్లు తెలిపారు. మంత్రి భీమవరం లోకి వస్తుండగా కొన్ని ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండడం చూశానని వాటిని వెంటనే మున్సిపాలిటీ అధికారులు తొలగించాలని ఆదేశించారు. మున్సిపల్ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, నీరు నిలిచే ప్రాంతాల్లో దోమలు, జ్వరాలు వంటి సమస్యలు తలెత్తకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ అధికారులను మంత్రి సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ప్రతి నెల మొదటి తేదీ పింఛన్ల పంపిణీ కార్యక్రమం పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఒక పండుగ వాతావరణాన్ని కల్పిస్తోందన్నారు. పింఛన్లను గౌరవప్రదంగా అందిస్తూ లబ్ధిదారుల ఆత్మగౌరవాన్ని కాపాడటంతో పాటు, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేలా 'పేదల సేవలో 2.0' కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు.పింఛన్ల పంపిణీతో పాటు లబ్ధిదారులకు అవసరమైన ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతులను స్వీకరించి వాటికి పరిష్కారం చూపడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చివరి అర్హుడి వరకు చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రతి నెల సుమారు 2.19 లక్షల మంది వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితరులకు రూ.95 కోట్ల నుంచి రూ.98 కోట్ల వరకు పింఛన్ రూపంలో అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సెప్టెంబరు 12 నుంచి 19 వరకు కొత్తగా పింఛన్లు అవసరమైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించగా, జిల్లావ్యాప్తంగా సుమారు 45 వేల కొత్త పింఛన్లకు దరఖాస్తులు అందినట్లు వెల్లడిచారు. అలాగే జిల్లాలో 2,500 మంది మార్గదర్శకులు, సుమారు 45 వేల బంగారు కుటుంబాలకు మార్గదర్శకత్వం అందిస్తూ, వారికి అవసరమైన ప్రభుత్వ పథకాలు, సేవలు అందుతున్నాయా లేదా పరిశీలించేలా ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ, పేదల సంక్షేమం, పేదరిక నిర్మూలన, ఆర్థిక అసమానతల తగ్గింపే లక్ష్యంగా పేదల సేవలో 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి నెలా 1వ తేదీన అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందించే కార్యక్రమంలో భాగంగా భీమవరంలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేశామని చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్‌ను రూ.3,000 నుంచి రూ.4,000కు పెంచి ఇంటి వద్దకే అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పేదల సేవలో 2.0 ద్వారా సంక్షేమ పథకాలను సమన్వయం చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి గరిష్ట ప్రయోజనం అందించడంతో పాటు పీ4 విధానం ద్వారా పేద కుటుంబాలను స్వయం సమృద్ధి వైపు తీసుకెళ్లడం, మహిళల ఆర్థిక బలోపేతం, ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా, సులభంగా అందించడం, మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో కొత్తగా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న సుమారు 45 వేల మందికి అర్హత పరిశీలన అనంతరం త్వరలో పింఛన్లు అందించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు సహకరించాలని స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్పర్సన్ పీతల సుజాత, ఏపిఐఐసీ రాష్ట్ర చైర్మన్ మంతెన రామరాజు, భీమవరం ఏఎంసీ చైర్మన్ కలిదిండి సుజాత, రాష్ట్ర కృష్ణ బలిజ చైర్మన్ గంట త్రిమూర్తులు, భీమవరం తెలుగుదేశం ఇన్చార్జ్ మాజీ రాజ్యసభ్య సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, రాష్ట్ర ఆర్టీసీ విజయవాడ రీజియన్ మాజీ చైర్మన్ మెంటే పార్థసారథి, మాజీ ఏఎంసీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరావు, ఏపిఐఐసీ మెంబెర్ చనమల్ల చంద్రశేఖర్, ఆర్డిఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డి.ఎస్.పి రఘువీర్ విష్ణు, డిఆర్డిఎ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, జిల్లా చేనేత జౌలి శాఖ అధికారి కె అప్పారావు, మెప్మా శాఖ అధికారి హెబ్సిబా, భీమవరం తహసిల్దార్ రావి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియను మర్యాదపూర్వకంగా కలిసిన సిరివెళ్ల సి ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 1 నంది పత్రిక** సిరివెళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్ రెడ్డి గురువారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ, సామాజిక పరిణామాలను దృష్టిలో ఉంచుకుని సిరివెళ్ల సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సేవలు అందిస్తూ, పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగేలా పనిచేయాలని తెలిపారు. తదుపరి సి ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తామని తెలిపారు.

## నవవధువరులకు పెళ్లి కానుక పంపిణీ చేసిన రాజారెడ్డి



**బనగానపల్లె అక్టోబర్ 1నందిపత్రిక** కీ.శే. బిసి గుర్రెడ్డి, బిసి లక్కమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు బీసి రాజారెడ్డి నవ వధువులకు గురువారం పెళ్లి కానుక పంఫిణి చేశారు. 2022 లో ప్రారంభమైన ఈ కార్యక్రమం ప్రతి ఏటా నవ వధువరులకు పెళ్లి కానుకలు అందజేస్తున్నారు.కుల మతాలకు అతీతంగా అందరికీ పెళ్లి కానుకను : బిసి రాజారెడ్డి బనగానపల్లె నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన నవ వధువుల కోసం ఉచితంగా పెళ్లి కానుక పంపిణీ చేస్తున్నట్లు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్, అరుణ భారతి సాహితి సంస్థ అధ్యక్షులు బిసి రాజారెడ్డి తెలిపారు. గురువారం బనగానపల్లె మండలం మీరాపురంగ్రామానికి చెందిన ముల్లా కీ.శే. షేక్ మస్తాన్ షా , మాబ్బి దంపతుల కుమార్తె, ముల్లా బాబా ఫక్రుద్దీన్ ఫక్రుబి దంపతుల కుమార్తెల వివాహం సందర్భంగా వారికి పెళ్లి కానుకలను అందజేశారు. పెళ్లి కానుకలో రూ.4 వేలు విలువ చేసే ప్రముఖ రేమాండ్, అరవింద్ కంపెనీలకు చెందిన పెళ్లి కుమారుడి సర్ట్, పాయింటు, పెళ్లి కుమార్తెకు ధర్మవరం చీరె ఉంటాయన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఈ పెళ్లి కానుక అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. వధువు తరపున పెళ్లి కార్డు తీసుకొని వచ్చి తనను సంప్రదిస్తే వారికి పెళ్ళికానుకను అందజేస్తామన్నారు. నియోజకవర్గంలోని బనగానపల్లె, కోవెలకుంట్ల , సంజామల, కొలిమిగుండ్ల , అవుకు మండలాల్లోని ఆయా గ్రామాల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిసి రాజా రెడ్డి కోరారు.

## అక్రమంగా ఇనుప ఖనిజం తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలి.

### హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రవి కుమార్.



**బేతంచెర్ల అక్టోబర్ 01 ( నంది పత్రిక ).** అక్రమంగా ఇనుప ఖనిజాన్ని తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి,అటవీ సంపదను కాపాడాలని హ్యూమన్ రైట్స్ ఏపీ.రాష్ట్ర కార్యదర్శి ఎం.రవి కుమార్ డిమాండ్ చేశారు.బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ సమీపంలో ఇనుప ఖనిజాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై వెంటనే కేసులు నమోదు చేసి, చట్ట పరంగా శిక్షించి,అక్రమ తరలింపును అరికట్టాలని ఆయన ప్రకటన ద్వారా కోరారు. అటవీ అధికారులు 710 టన్నులు సీజ్ చేసిన ఇనుప ఖనిజాన్ని, ఇన్ని రోజులు అయినా ఎందుకు తరలించ లేదని, తగిన చర్యలు తీసు కోవాలని అన్నారు. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వానికి సంబంధించిన ఖనిజ సంపదను కాపాడాలన్నారు.అలాగే అధికారుల నిర్లక్ష్యం వల్ల సీజ్ చేసిన టిప్పర్లు, క్యాంపర్లు సీజ్ చేసిన మరుసటి రోజే కనిపించడం లేదని, అధికారుల నిర్లక్ష్యం వల్లనే తరలించారని, అందులో అధికారుల వాటా ఎంత ఉందో తేల్చాలని అన్నారు. కాబట్టి నిర్లక్ష్యం వహించిన అధికారులను వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ

### విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** పుట్టపర్తి జిల్లా నల్లమాడ మండలం, మరియు పరిసర గ్రామాలలో 37 పనులకు గాను 21 కోట్ల 17లక్షల 12 వేల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి శిలాఫలకాలను ఆవిష్కరించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మరియు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు, పుట్టపర్తి నియోజకవర్గ పరిశీలకులు , ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ , మరియు ఈ కార్యక్రమంలో నల్లమాడ గ్రామ ప్రజలు టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## భారీ గ్యార్మీ విందు కార్యక్రమం నిర్వహించిన పోలూరు బ్రదర్స్ & సన్స్.

### విందుకు హాజరైన డోన్ మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ.

**బేతంచెర్ల అక్టోబర్ 01 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండలం బలపాల పల్లె గ్రామ నివాసితులగు స్వర్గీయ పోలూరు అయ్యపురెడ్డి కుమారులు --స్వర్గీయ పోలూరు వెంకట రామిరెడ్డి కుమారులు,వారి కుటుంబ సభ్యులు మరియు స్వర్గీయ పోలూరు భాస్కర్ రెడ్డి కుమారులు వారి కుటుంబ సభ్యులు, స్వర్గీయ పోలూరు వెంకటేశ్వర రెడ్డి కుమారులు వారి కుటుంబ సభ్యులు పోలూరు శ్రీనివాస రెడ్డి వారి కుమారులు, కుటుంబ సభ్యులు అలాగే పోలూరు వీర రాఘవ చౌదరి ( పి.రాఘవ రెడ్డి ) కుటుంబ సభ్యులు కలిసి భారీ గ్యార్మీ కార్యక్రమాన్ని గురువారం నాడు బలపాల పల్లె గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డోన్ మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ హాజరయ్యారు. పోలూరు బ్రదర్స్ & ఫ్యామిలి మెంబర్స్ ముఖ్య బంధు మిత్రాదులతో ఈ భారీ గ్యార్మీ ఫంక్షన్ జన సందోహంతో కిక్కిరిసి పోయింది, బలపాల పల్లె గ్రామ రోడ్లన్నియు వాహనాలతో నిండిపోయింది. కుల మత ప్రాంత భేదాలు లేకుండా అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

### నాణ్యమైన పరిష్కార మార్గాల కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశాం

### జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ



**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 1 నంది పత్రిక** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుతున్న ఫిర్యాదులను నాణ్యతతో, సత్వరం పరిష్కరించి, అవే సమస్యలపై ఫిర్యాదులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ అధికారులను ఆదేశించారు. గురువారం జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో సంబంధిత శాఖలతో పీజీఆర్ఎస్ ఈ కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ , పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై నిర్వహించే ఆడిట్‌లో ఫిర్యాదును నాణ్యతతో పరిష్కరించకుండా ముగించినట్లు గుర్తిస్తే, సంబంధిత ఫిర్యాదును తిరిగి పరిశీలించి, ఆ మండలానికి చెందిన డీటీలకు అందజేయాలని సూచించారు. ఫిర్యాదుదారులు ఎదుర్కొన్న సమస్యలు, పరిష్కారంలో జరిగిన లోపాలను గుర్తించి సరిదిద్దాలని, భవిష్యత్‌లో అదే సమస్యపై మళ్లీ ఫిర్యాదు చేయాల్సిన పరిస్థితి రాకుండా నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ఫిర్యాదుదారులతో సంబంధిత అధికారులు స్వయంగా ఫోన్‌లో మాట్లాడి, వారి అర్జీ పూర్తిగా పరిష్కారమైందా లేదా అనే విషయాన్ని నిర్ధారించుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును కేవలం ముగించడం కాకుండా, ఫిర్యాదుదారుడి సంతృప్తి మేరకు పరిష్కరించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు. ఇందుకోసం నాణ్యమైన పరిష్కారాలపై ప్రత్యేక దృష్టి సారించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నోడల్ అధికారి దోసి రెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల అధిక ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడితే సహించము

### ధరలు తగ్గించకపోతే ప్రభుత్వమే తగిన చర్యలు తీసుకుంటుంది

### జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ

**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 30 నంది పత్రిక** నిత్యావసర వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తూ పేద, మధ్యతరగతి ప్రజలపై అదనపు ఆర్థిక భారం మోపితే సహించేది లేదని జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ స్పష్టం చేశారు. వ్యాపారులు తక్కువ లాభంతో నిత్యావసర వస్తువులను విక్రయించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. బుధవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాలోని హోల్‌సేల్ మార్కెట్ వ్యాపారులు, కూరగాయలు, వంటనూనెలు, ఉల్లిపాయల వ్యాపారులతో నిత్యావసర వస్తువుల ధరల స్థిరీకరణపై ధరల పర్యవేక్షణ కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వంటనూనె, కూరగాయలు, ఉల్లిపాయలు తదితర నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా ఉండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పడుతోందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వ్యాపారులు నిత్యావసర వస్తువులపై తక్కువ లాభం మాత్రమే తీసుకుని విక్రయించాలని సూచించారు.ధరలను నియంత్రించడంలో వ్యాపారులు సహకరించకపోతే ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సి వస్తుందని తెలిపారు. గతంలో రైతు బజార్లలో ఉల్లిపాయలు, బియ్యం తదితరాలను తక్కువ ధరలకు విక్రయించిన విధంగానే, అవసరమైతే నిత్యావసర వస్తువులను రైతు బజార్లు లేదా చౌకధర దుకాణాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి విక్రయించే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితిని వ్యాపారులు అర్థం చేసుకుని ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సానుకూలంగా స్పందించాలని, ధరలను తగ్గించి నిత్యావసర వస్తువులను విక్రయించాలని జాయింట్ కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో డీఎస్ఓ ఎన్. సరోజ, ఏడీ మార్కెటింగ్ సునీల్ కుమార్, సీపీఓ, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ కళ్యాణ్‌తో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన హోల్‌సేల్ మార్కెట్ వ్యాపారులు, కూరగాయలు, వంటనూనెలు, ఉల్లిపాయల వ్యాపారులు పాల్గొన్నారు



# ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు పూర్తి ప్రయోజనం అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.









## గోదావరి డెల్టా ఆధునికీకరణకు ప్రాధాన్యత కాలువలు, డ్రైన్ల అభివృద్ధితో సాగు విస్తీర్ణం పెంపు.

## జిల్లా ఇన్చార్జి మంత్రి, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ అక్టోబర్ 1 నంది పత్రిక** సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి మంత్రి, ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి పాటి రవికుమార్ తెలిపారు. గురువారం భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన పశ్చిమగోదావరి జిల్లా సమీక్ష మండలి సమావేశం (డి ఆర్ సి) నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, ఇంధన శాఖ మాత్యులు గొట్టిపాటి రవి కుమార్, జలవనుల శాఖ మాత్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు, రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, జిల్లాలోని ఏడు నియోజకవర్గాల శాసనసభ్యులు, జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్ప శ్రీ, భీమవరం ఆర్డీవో కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయం, ఉద్యానవనం, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్, మత్స్య, తదితర శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలుతీరు, అభివృద్ధి పనులు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై జిల్లా ఇన్చార్జి మంత్రి, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, జలవనరుల శాఖ: మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రతి పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు పూర్తి ప్రయోజనం అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ పథకం అమలుతీరును ఆర్డబ్ల్యూఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా అమలు జరుగుతున్న సిసి రోడ్లు, బిటి రోడ్లు పనులు ప్రగతిని సమీక్షించారు. సమావేశంలో పలు సభ్యులు లేవనెత్తిన అంశాలకు మంత్రి సానుకూలంగా స్పందించారు. జిల్లాలోని ప్రతి మండల, గ్రామాలకు సైతం త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. జిల్లాలో 2,19,500 ఎకరాల సాగుభూమి వరి ప్రధాన పండగ ఉందని తెలిపారు. ఆయకట్టు చివరి భూమి వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో సొంత భూములు కలిగి ఏళ్ల తరబడి భూమి యాజమాన్యపు హక్కు పొందలేక ఇబ్బంది పడుతున్న రైతుల భూముల సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు. ప్రతి పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు పూర్తి ప్రయోజనం చేకూరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందుతున్నాయా లేదా, వారి సమస్యలను అప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుసుకోవాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతులు పారదర్శకతతో వేగవంతంగా పరిష్కరించాలని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. ప్రభుత్వ నిధులతో అమలు చేస్తున్న ప్రతి పనిని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యత ప్రమాణాలను పరిశీలించాలన్నారు. లలో జరుగుతున్న రహదారులు, డ్రైన్లు, కాలువలు, త్రాగునీరు పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులు అభివృద్ధి పనుల అమలుతీరును పర్యవేక్షించి ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అన్నారు. మంజూరైన పనులు ప్రత్యేక పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. మంజూరై పనులు ప్రారంభించకపోతే దానికి గల కారణాలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే పనులు ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రయోజనం పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్హత ఉండి లబ్ధి పొందలేదన్న ఏ ఒక్క లబ్ధిదారుడు తమకు ఫిర్యాదు చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటిస్తూ, పథకాల ప్రయోజనాలు నేరుగా అర్హులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసే అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులలో పరిష్కరించ గల అంశాలను అక్కడికి అక్కడే పరిష్కరించవలసినదిగా తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు.

## గోదావరి డెల్టా ఆధునికీకరణకు ప్రాధాన్యత

**మంత్రి నిమ్మల రామానాయుడు.**

**గోదావరి డెల్టా ఆధునికీకరణకు ప్రాధాన్యత**

**కాలువలు, డ్రైన్ల అభివృద్ధితో సాగు విస్తీర్ణం పెంపు**

**నీటి పరిరక్షణ, సమర్థ వినియోగంపై ప్రత్యేక దృష్టి**

**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు**



సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ గోదావరి డెల్టా ఆధునికీకరణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. డెల్టా పరిధిలోని కాలువలు, డ్రైన్లను ఆధునికీకరించడం ద్వారా మరింత విస్తీర్ణం సాగులోకి వచ్చి పంట భూములు సస్యశ్యామలం అవుతాయని అన్నారు.ప్రభుత్వం ప్రాధాన్యతగా చేపడుతున్న 36 ప్రాజెక్టుల్లో గోదావరి డెల్టా ఆధునికీకరణ అంశాన్ని చేర్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ప్రాజెక్టుల ప్రగతిని లైడార్ సాంకేతికత ద్వారా ఎప్పటికప్పుడు సర్వే చేస్తున్నామని, లైడార్ సర్వే ద్వారా వచ్చిన నివేదికలపై సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.ప్రతి ప్రాజెక్టు పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఎస్ఈలు, ఈఈలు, డీఈలతో పాటు ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రాజెక్టులపై సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. సెంట్రల్ డెల్టా ఆధునికీకరణకు సుమారు రూ.1,200 కోట్ల వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. దీనికి సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (ఖ్రా=)ను కచ్చితమైన వివరాలతో రూపొందిస్తున్నామని చెప్పారు. కాలువలు, డ్రైన్ల ఆధునికీకరణకు అవసరమైన పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.లైడార్ సర్వే ద్వారా వచ్చిన వివరాలను క్షేత్రస్థాయి పరిస్థితులతో అధికారులు సరిపోల్చుకుని, ఖచ్చితమైన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.సీలేరు ప్రాంతంలో ప్రస్తుతం నీటి నిల్వలు అందుబాటులో ఉన్నందున రైతాంగానికి సాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బంది ఉండదని మంత్రి తెలిపారు. జిల్లాలో సుమారు 4,03,001 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నామని చెప్పారు.జిల్లాలో ఖరీఫ్ సాగు, తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు కలిపి సుమారు 63 టీఎంసీల నీరు అవసరం కాగా, ఇప్పటివరకు గోదావరి పశ్చిమ డెల్టాకు 62.274 టీఎంసీల నీటిని సరఫరా చేసినట్లు తెలిపారు.నీటి విడుదలను సమర్థవంతంగా నియంత్రించడం, నీటి వృథాను అరికట్టడం, అనధికారికంగా నీటిని తోడుకోవడాన్ని నిరోధించడం ద్వారా నీటిని పరిరక్షించవచ్చని అన్నారు.వర్షాభావ పరిస్థితులు, ఎల్నినో ప్రభావం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అందుబాటులో ఉన్న నీటిని పరిరక్షించడం, సాగునీటిని సమానంగా పంపిణీ చేయడం, తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. జిల్లాలోని అన్ని తాగునీటి చెరువులకు అవసరమైన నీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు.కాలువల్లో నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్న గుర్రపు డెక్క (వాటర్ హయాసింత్)ను తొలగించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. కాలువల్లో నీటి ప్రవాహం సజావుగా ఉండేలా నిరంతరం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని తక్కువ నీటితో పండే పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. నీటిని వివేకవంతంగా వినియోగించడం, సకాలంలో నాట్లు వేయడం, నీటి పరిరక్షణ ఆవశ్యకతపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నవంబర్ నాటికి ఖరీఫ్ సీజన్ దాదాపుగా పూర్తవుతుందని పేర్కొన్నారు. గోదావరి పశ్చిమ డెల్టా వ్యవస్థ నిర్వహణకు సంబంధించి 2026-27 సంవత్సరానికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎస్డీఎస్ పనుల కింద మొత్తం రూ.1 కోటి నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఇందులో ఎస్డీఎస్ పనులకు రూ.50 లక్షలు, ఎస్డీఆర్ఎఫ్ పనుల కింద రూ.50 లక్షల విలువైన పనులు మంజూరు చేసినట్లు తెలిపారు.

**జేజేఎం వాటర్గ్రిడ్ పనులు వేగవంతం** జల్ జీవన్ మిషన్ ( జె జె ఎం) పథకం కింద వాటర్గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా సుమారు రూ.1,400 కోట్ల వ్యయంతో 16 మండలాల్లోని 864 ఆవాస ప్రాంతాల్లో పనులు పురోగతిలో ఉన్నాయని మంత్రి తెలిపారు. ఈ పనులను 2027 మార్చి నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.నీటి వనరుల సమర్థ నిర్వహణ, సాగునీటి సరఫరా, తాగునీటి అవసరాల పరిరక్షణతో పాటు గోదావరి డెల్టా ఆధునికీకరణ పనులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని మంత్రి అధికారులకు తెలిపారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని జిల్లా ఇన్చార్జి మంత్రి, సంబంధిత శాఖల మంత్రులకు వివరించారు.జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు.ప్రభుత్వ పథకాల అమలులో శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు, ఇప్పటివరకు సాధించిన ప్రగతి, లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలు, ఇంకా పూర్తి చేయాల్సిన పనుల వివరాలను కలెక్టర్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశుధ్యం, గృహ నిర్మాణం, సామాజిక భద్రత, మహిళా సాధికారత, ఉపాధి కల్పన తదితర రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాల పురోగతిని వివరించారు. జిల్లాలో ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ సేవలను మరింత మెరుగుపరచడంతో పాటు, ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు అధికారులతో పర్యవేక్షిస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు చేపట్టటం జరుగుతుందని అన్నారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపీ శాసనసభ ఉప సభాపతి కనుమూరు రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ జిల్లాలో సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి తమ వంతు తప్పక కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి, సంబంధిత శాఖల మంత్రులు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులతో సమీక్షించి, ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సమర్థవంతంగా అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా నుండి పశ్చిమగోదావరి జిల్లా వేరయినప్పటికి కూడా ఇప్పటివరకు ఎప్పుడు ప్యాడి ప్రొక్యూర్మెంట్ సంబంధించిన నిధులను ఏలూరు జిల్లా మాత్రమే వినియోగించుకుంటున్నారని కొత్తగా ఏర్పడిన పశ్చిమగోదావరి జిల్లాకు ఆ నిధులను కేటాయిస్తే ఈ జిల్లాకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కొల్లేరు రెగ్యులేటర్ పనులు డెల్టా ఆధునికరణ చేయాలని, డ్రైన్లు , సర్వే చేసి కొల్లేరు పూడికతీత పనులు పూర్తి చేయాలని సూచించారు.భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో ఉండి, భీమవరం, నరసాపురం, పాలకొల్లు, ఆచంట ,మండలాలకు సంబంధించి డ్రైన్లు ,కెనాల్స్ ఆధునీకరణ చేయవలసినది ఉందని ఉప్పుటేరు సముద్రంలో కలిసే ప్రాంతంలో పూడిక పనులు చేయకపోవడం వలన కొద్దిపాటి వర్షాల కే ఉప్పుటేరు పొంగి, పంట పొలాలు ముంపుకు గురై రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని వెంటనే చర్యలు తీసుకుని డెల్టా ఆధునీకరణ పనులు చేపట్టాలని అన్నారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొల్లి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అమృత పథకం కింద జిల్లాలోని అన్ని పురపాలక సంఘాలకు జె జె ఎం పథకం నిధులు మంజూరు చేసిన పనులుకు వేగవంతంగా పూర్తి చేస్తే త్రాగు నీటికి ఎటువంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ నరసాపురంలో గత ప్రభుత్వంలో 80 ఎకరాలు లో పేదలకు ఇళ్ల నిర్మాణం నాకు కేటాయించి పట్టాలి ఇవ్వడం జరిగిందని లోతట్టు భూమి కావడం వలన ఎవరు ఇల్లు నిర్మించుకోలేదని అన్నారు. తణుకు ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ, మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టినప్పుడు అధికారులు ముందుగా స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. పి జి ఆర్ ఎస్ కు సంబంధించిన పిటిషన్లు ఒకే సందర్భం పై పదే పదే రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమైన సమస్య అయినా డెల్టా ఆధునీకరణ పనులను సర్వే చేయించి పనులు పూర్తి చేయాలని,ఇరిగేషన్ పోరంబోకు స్థలాలను డంపింగ్ యార్డ్ లకు కేటాయించాలని సూచించారు.ఉంగుటూరు శాసనసభ్యులు ధర్మరాజు మాట్లాడుతూ డ్రైన్లు కెనాల్సు ఆధునికరించి ఉప్పుటేరులో కలిసేలా చూడాలని వెంకయ్యవయ్యారు ఆధునికరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఏ పి ఐ ఐ సి చైర్మన్ మంతెన రామరాజు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్ పర్సన్ పీతల సుజాత, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఎం ఏ షరీఫ్, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి సంస్థ చైర్మన్ కొల్లుపెద్దిరాజు సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం ఆస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ, డిఆర్ఓ పి గ్లోరియా,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తిగ నాగరాజు, డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాలలో వైసిపికి యువత జోరు...

## రవిచంద్ర కిషోర్ రెడ్డి సమక్షంలో వైసీపీలోకి భారీ చేరికలు...



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 01 . (నంది పత్రిక ):**నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి ఆధ్వర్యంలో వైసీపీలో భారీగా చేరికలు జరిగాయి. ప్రముఖ వ్యాపారవేత్త రేగటి అనిల్ రెడ్డి తన స్నేహితులు, సన్నిహితులతో కలిసి సుమారు 500 మందితో వైసీపీ కండువా కప్పుకున్నారు.వ్యాపారవేత్తగా కొనసాగుతూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన రేగటి అనిల్ రెడ్డి... పార్టీ ద్వారా ప్రజలకు మరింత సేవ చేయాలనే ఉద్దేశంతో వైసీపీలో చేరినట్లు తెలిపారు.గతంలో టీడీపీ నాయకుడిగా పనిచేసిన తన తాత మునిశేషి రెడ్డికి నంద్యాలలో మంచి ప్రజాబలం ఉందని పేర్కొన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి యువ నాయకత్వం పట్ల ఆకర్షితుడై వైసీపీలో చేరినట్లు రేగటి అనిల్ రెడ్డి తెలిపారు.అనిల్ రెడ్డితో పాటు చేరిన 500 మందికి మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. నంద్యాలలో వైకాపా పార్టీ అధికారంలో ఉన్నపుడే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని వైయస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు ప్రజలకు మంచి చేయాలనే తపన తప్ప రాజకీయాలు చేయలేదని కుల మతాలకు , పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నంద్యాలలో ఒక్క శాశ్వత పని కూడా చేయలేదని వైకాపా పార్టీలో చేసిన పనులను పూర్తి చేయలేకపోయారు.ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు అన్ని వైకాపా పార్టీ అధికారంలో ఉన్నపుడు నిర్మించినవే అదే విధంగా టీడీపీ నాయకులు పిల్లి అద్దంలో చూసుకుని పులిలాగ ఉన్నామని అనుకుంటున్నారని ప్రజలు ఎవ్వరికి విలువ ఇవ్వాలో తెలుసుకున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో నంద్యాల నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురవేస్తామని తెలిపారు. రేగటి అనిల్ రెడ్డి తో పాటు బాలాజీ రెడ్డి, రవితేజ, శివ రాఘవ,ప్రదీప్ రెడ్డి, కూరాకు శ్రీనివాస దత్తాత్రేయ, కూరాకు ఆంజనేయ ప్రసాద్, ప్రసాద్, షణ్ముఖ,పవన్ రాఘవేంద్ర, అశోక్ రెడ్డి, భార్గవ్, బాలకృష్ణ, నవీన్,మనీ, మనోజ్, సూర్యప్రకాశ్ రెడ్డి, సందీప్ కుమార్, కాసుల నవీన్, కాసుల నాగరాజు, సుబ్రహ్మణ్యం, వై రాజు, పవన్ కళ్యాణ్, సంపత్ రాజ్ కుమార్, బాలకృష్ణ మరియు వారి సన్నిహితులు స్నేహితులు అందరూ ఈరోజు వైఎస్ఆర్సిపి లో చేరడం జరిగింది



# కొత్తగా 6 వేలు పెన్షన్లు దరఖాస్తులు 376 కొత్త ఇల్లు మంజూరు

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ - ప్రజల ఇంటి వద్దకే సంక్షేమం

## - ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 1, నంది పత్రిక** ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి చేస్తూ ప్రజల ఇంటివద్దకే సంక్షేమం అందిస్తున్నామని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఏసునాథపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు ఆమె అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ ఒకటో తేదీ వచ్చిందంటే ప్రభుత్వ అధికారులే ప్రజల ఇంటి వద్దకు వచ్చి పింఛన్ అందించే నమ్మకాన్ని కల్పించింది తెలుగుదేశం ప్రభుత్వమన్నారు.అలాగే పింఛన్ల పంపిణీ జరిగే ప్రాంతాల్లో గ్రామసభ తరహాలో సమావేశాలు నిర్వహించి, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోని పరిష్కరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, అధికారులు, ప్రజల సమక్షంలో స్థానిక సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి వారం ప్రజల్లో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకోవడం, ప్రతి శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం ద్వారా ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువైందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com